PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 96, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, బుధవారం - 27 - మే - 2026 , వెల రూ.5/-



## కర్ణాటక సరిహద్దులో.. 2 బ్రిడ్జి కమ్ బరాజ్‌లు!

- కృష్ణాపై కొల్హార్, కొర్తుకుండ వద్ద 1.08 టీఎంసీలతో ఒకటి
- భీమాపై తంగడగి వద్ద 1 టీఎంసీతో మరొకటి
- ప్రతిపాదనలపై రెండు రాష్ట్రాల మధ్య సంప్రదింపులు ప్రారంభం
- మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో సచివాలయంలో చర్చలు

2లో

# 27, 28 తేదీల్లో మహానాడు..

వివరాలు 2లో..




- ★మంగళగిరి కేంద్ర కార్యాలయం నుంచి 1,848 క్లస్టర్లకు అనుసంధానం
- ★'స్త్రీశక్తి' ప్రధాన ఇతివృత్తంగా జరగనున్న ఈ ఏడాది మహానాడు
- ★ప్రధాని మోదీ పిలుపు మేరకు ఖర్చులు తగ్గించి, నిధులు పార్టీకి వినియోగం

అమరావతి: తెలుగుదేశం పార్టీ ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'మహానాడు' కార్యక్రమం ఈసారి సరికొత్త రూపంలో జరగనుంది. దేశ రాజకీయాల్లోనే ఒక వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుడుతూ, మే 27, 28 తేదీల్లో 'హైబ్రిడ్ మహానాడు' నిర్వహించనున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్ కేంద్ర కార్యాలయం వేదికగా జరగనున్న ఈ కార్యక్రమాన్ని, రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,848 క్లస్టర్లకు మిగతా 2 లో

# ప్రధాని మోదీకి సీఎం విజయ్ లేఖ..?

కావేరీ నదిపై కొత్త వివాదం

కర్ణాటక డ్యామ్ ప్రతిపాదనకు తమిళనాడు వ్యతిరేకత

మేకేదాటు ప్రాజెక్టును నిలిపివేయాలని డిమాండ్

త్వరలోనే ఢిల్లీ వెళ్లనున్న సీఎం విజయ్

దిగువ రాష్ట్రాల అనుమతి తప్పనిసరని వ్యాఖ్య

తమిళనాడు: కావేరీ నది నీటి పంపకాల వివాదం మళ్లీ రాజుకుంది. కర్ణాటక కొత్త డ్యామ్ పనులకు సిద్ధమవడంతో తమిళనాడు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ప్రాజెక్టును ఆపాలని కోరుతూ ప్రధానమంత్రికి తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అత్యవసర లేఖ రాశారు. మేకెదాటు దగ్గర కర్ణాటక ప్రభుత్వం డ్యామ్ మిగతా 2 లో





## పుణ్యం మాట దేవుడెరుగు.. రోగాలు మాత్రం కచ్చితంగా వస్తాయి

- రాజమండ్రిలో పుష్కర ఏర్పాట్లను పరిశీలించిన పవన్
- గోదావరిలో కాలుష్య పరిస్థితిపై స్వయంగా తనిఖీలు
- ఆంధ్ర పేపర్ మిల్స్ వ్యర్థాలు నదిలో కలిసే ప్రాంతానికి బోటులో వెళ్లిన పవన్

రాజమండ్రి: రాజమండ్రిలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రెండో రోజు కూడా క్షేత్రస్థాయిలో కాలుష్య పరిస్థితిపై తనిఖీలు చేపట్టారు. వెంకటనగరం సమీపంలోని ఆంధ్ర పేపర్ మిల్స్ మిగతా 2 లో

## ప్రధాని మోదీతో కేరళ నూతన సీఎం సతీశన్ తొలి భేటీ

రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సాయం కోరుతూ వినతిపత్రం



2లో

ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇదే తొలి సమావేశం

కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అమిత్ షాతోనూ భేటీకి ప్రణాళిక

కేంద్రంతో సత్సంబంధాల దిశగా యూడీఎఫ్ సర్కార్ తొలి అడుగు

# వికసిత భారత్ లక్ష్యానికి ఈ 12 ఏళ్ల పాలనే పునాది

మోదీ సర్కార్‌కు 12 ఏళ్లు.. 'విజయాల' ప్రచారానికి బీజేపీ భారీ ప్రణాళిక

- కేంద్రంలో మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంకు 12 ఏళ్లు పూర్తి
- దేశవ్యాప్తంగా '22 విజయాలు' ప్రచారం చేసేందుకు బీజేపీ ప్రణాళిక
- ఇది సుపరిపాలన, అభివృద్ధి ప్రస్థానంగా అభివర్ణించిన కమలదళం



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నిన్నటితో 12 సంవత్సరాలు పూర్తయింది. ఈ దశాబ్ద కాలానికి పైబడిన ప్రస్థానాన్ని సుపరిపాలన, అభివృద్ధి, మిగతా 2 లో

## గోదావరి, కృష్ణమ్మ వెలవెల అని పాడుకోవాల్సిన దుస్థితి వచ్చింది





- మా తెలుగు తల్లి గేయంలో లిరిక్స్ మార్చాల్సిన దుస్థితి వచ్చింది
- గోదావరి నది కాలుష్య పరిస్థితిపై క్షేత్రస్థాయి పరిశీలన చేసిన పవన్

అమరావతి: రాజమండ్రిలో గోదావరి నది కాలుష్య పరిస్థితిపై క్షేత్రస్థాయి పరిశీలన చేసిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. నదుల ప్రస్తుత దుస్థితిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. "మన సంస్కృతిలో భాగమైన 'మా తెలుగు తల్లి' గేయంలో.. గోదావరి, కృష్ణమ్మల ' మిగతా 2 లో

## అంతరిక్షంలోకి కృత్రిమ మానవ పిండాలను పంపిన చైనా

అంతరిక్షంలోకి మానవ పిండాలు.. చైనా సంచలన ప్రయోగం!



2లో

తియాన్‌గాంగ్ స్పేస్ స్టేషన్‌లో ఈ ప్రయోగానికి శ్రీకారం

సూక్ష్మ గురుత్వాకర్షణలో పిండాల అభివృద్ధిపై శాస్త్రవేత్తల అధ్యయనం

ఇవి ల్యాబ్‌లో సృష్టించిన నమూనాలని, నిజమైన పిండాలు కాదని స్పష్టత

## ఏమిటీ 'అబ్రహాం అకార్డ్స్'.. ఇరకాటంలో పాకిస్థాన్!

అబ్రహాం ఒప్పందాల్లో చేరాలన్న ట్రంప్ పిలుపును తిరస్కరించిన పాకిస్థాన్

ఇజ్రాయెల్‌తో సంబంధాలు తమ సిద్ధాంతాలకు విరుద్ధమని స్పష్టీకరణ



2లో

పాలస్తీనా ఏర్పాటే తమ విధానమని మరోసారి తేల్చిచెప్పిన పాక్

నమ్మలేని వాళ్లతో ఎలా మాట్లాడతామని ప్రశ్నించిన రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్



## భక్తులతో పోటెత్తుతున్న తిరుమల..

# కిలోమీటర్ల మేర క్యూలైన్లు

- శ్రీవారి హుండీకి రూ.4.92 కోట్ల ఆదాయం
- వేసవి సెలవులు ముగుస్తుండటంతో తిరుమలలో భారీ రద్దీ
- శిలాతోరణం వరకు సర్వదర్శనం క్యూలైన్లు
- శ్రీవారిని దర్శించుకున్న 89,399 మంది భక్తులు
- శ్రీవారి సర్వదర్శనానికి దాదాపు 18 నుండి 24 గంటల సుదీర్ఘ సమయం పడుతుంది

తిరుపతి: వేసవి సెలవులు ముగుస్తుండటంతో తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. స్వామి వారి దర్శనం కోసం భక్తులు పోటెత్తుతున్నారు. మిగతా 2 లో

## 2034 నాటికి కోటి మంది మహిళలను

# కోటీశ్వరులను చేస్తాం

### తెలంగాణ ఆడబిడ్డలతోనే మా ప్రభుత్వం ఏర్పడింది

- రాష్ట్ర మహిళా శక్తిని దేశానికి ఆదర్శంగా నిలబెట్టాలనేది ప్రభుత్వ సంకల్పం
- మారుమూల గ్రామాల్లోని మహిళలు కూడా ఆర్థికంగా నిలబడాలి
- మహిళల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, సూపర్ బజార్లు
- మహిళా సంఘాలు వడ్లు కొనుగోలు చేసి బియ్యం ప్రభుత్వానికి ఇచ్చేలా చర్యలు



హైదరాబాద్: 'రాష్ట్ర వ్యాప్తంగా రూ.800 కోట్లతో 8 వేల మహిళా సంఘాల భవనాలకు ఒకేసారి శంకుస్థాపన చేశాం. ఈ మేరకు ప్రభుత్వం దేశంలోనే ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ విధంగా మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాం. మహిళా సంఘాలకు మరిన్ని ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. మిగతా 2 లో



2లో

## మా కుమార్తె కేసులో న్యాయం చేయండి..

జగన్‌ను వేడుకున్న సుగాలి ప్రీతి తల్లిదండ్రులు!

- 2017లో హత్యాచారానికి గురైన సుగాలి ప్రీతి
- తమకు న్యాయం జరగలేదన్న ప్రీతి తల్లిదండ్రులు
- కేసును పక్కన పెట్టేశారని ఆవేదన
- అండగా ఉంటామని భరోసా ఇచ్చిన జగన్

## ఏమిటీ 'అబ్రహాం అకార్డ్స్'.. ఇరకాటంలో పాకిస్థాన్!

ఢిల్లీ: ఇజ్రాయెల్‌తో సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చే అబ్రహాం ఒప్పందాల్లో (అబ్రహాం అకార్డ్స్) చేరాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన పిలుపును పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ ప్రతిపాదన తమకు ఆమోదయోగ్యం కాదని, అది తమ దేశ మౌలిక సిద్ధాంతాలకు విరుద్ధమని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తేల్చిచెప్పారు. ఒక స్థానిక టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 1967కి ముందున్న సరిహద్దులతో, తూర్పు జెరూసలేం రాజధానిగా పాలస్తీనా దేశం ఏర్పడే వరకు ఇజ్రాయెల్‌ను గుర్తించే ప్రసక్తే లేదని ఆయన పునరుద్ఘాటించారు. "ఒక్క రోజు కూడా మాట మీద నిలబడలేని వ్యక్తులతో మీరు ఎలా కూర్చుంటారు?" అని ఆయన ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి సూటిగా ప్రశ్నించారు. ఇరాన్‌తో చర్చల్లో భాగమైన సౌదీ అరేబియా, ఖతార్, పాకిస్థాన్, టర్కీ వంటి దేశాలు అబ్రహాం ఒప్పందాల్లో చేరాలని ఇటీవల ట్రంప్ పిలుపునిచ్చారు. ఇప్పటికే యూఏఈ, బహ్రెయిన్ వంటి దేశాలు ఈ ఒప్పందాల్లో చేరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ తాజా ప్రతిపాదనకు పాక్ నుంచి గట్టి వ్యతిరేకత వ్యక్తమైంది. ట్రంప్ ప్రతిపాదన పాకిస్థాన్‌ను ఇరకాటంలో పడేసింది. ఏళ్లుగా దెబ్బతిన్న అమెరికాతో సంబంధాలను మెరుగుపరుచుకోవాలని ఇస్లామాబాద్ భావిస్తున్నప్పటికీ, ఇజ్రాయెల్ విషయంలో తమ వైఖరిని మార్చుకోవడం అసాధ్యమని స్పష్టం చేస్తోంది. పాకిస్థాన్ దేశంలో పాలస్తీనాకు బలమైన ప్రజా మద్దతు ఉండటమే దీనికి కారణం. 78 ఏళ్ల పాక్ చరిత్రలో ఇజ్రాయెల్‌ను ఎన్నడూ గుర్తించలేదు. ఆ దేశ పాస్‌పోర్టులపై కూడా 'ఈ పాస్‌పోర్ట్ ఇజ్రాయెల్ మినహా అన్ని దేశాలకు చెల్లుతుంది' అని స్పష్టంగా ఉంటుంది. ప్రస్తుతానికి, అమెరికా ఒత్తిడి కంటే తమ సంప్రదాయ వైఖరికే పాకిస్థాన్ కట్టుబడి ఉందని ఆసిఫ్ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

## మా కుమార్తె కేసులో న్యాయం చేయండి..
### జగన్‌ను వేడుకున్న సుగాలి ప్రీతి తల్లిదండ్రులు!

అమరావతి/కర్నూలు: గత తొమ్మిదేళ్లుగా తమ కుమార్తె కేసులో న్యాయం కోసం పోరాడుతున్న సుగాలి ప్రీతి తల్లిదండ్రులు పార్వతి, రాజు నాయక్‌లు వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ను కలిసి తమ ఆవేదనను పంచుకున్నారు. 2017లో తమ కుమార్తెపై అత్యంత దారుణంగా అత్యాచారం చేసి, హత్య చేశారని.. ఇన్నేళ్లు గడుస్తున్నా తమకు ఇంకా న్యాయం జరగలేదని వారు జగన్ ఎదుట కన్నీరు పెట్టుకున్నారు. ఆనాడు వైసీపీ ప్రభుత్వం తమ కుటుంబానికి కర్నూలులో 5 సెంట్ల ఇంటి స్థలం, 5 ఎకరాల వ్యవసాయ భూమితో పాటు ప్రీతి తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అండగా నిలిచిందని చెప్పారు. అయితే, ప్రస్తుతం ఈ కేసును పూర్తిగా పక్కనపెట్టేశారని ఆరోపించారు. అంతేకాకుండా, తమకు రావాల్సిన పెన్షన్‌ను కూడా స్థానిక అధికారులు నిలిపివేశారని, కేటాయించిన స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు సాయం అడిగినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జగన్ దృష్టికి తీసుకెళ్లారు. సీబీఐ విచారణ వేగవంతమయ్యేలా తమకు న్యాయ సహాయం అందించాలని వారు కోరారు. బాధిత తల్లిదండ్రుల గోడును సావధానంగా విన్న జగన్, సుగాలి ప్రీతి కుటుంబానికి అన్ని విధాలా న్యాయ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ తరపున లీగల్ సపోర్ట్ ఇస్తామని, భవిష్యత్తులోనూ ఆ కుటుంబానికి వైసీపీ అండగా ఉంటుందని జగన్ భరోసా కల్పించారు.

## అంతరిక్షంలోకి కృత్రిమ మానవ పిండాలను పంపిన చైనా

చైనా: మానవ భవిష్యత్తు, అంతరిక్ష పరిశోధనల చరిత్రలో చైనా ఒక కీలక ముందడుగు వేసింది. తొలిసారిగా మానవ కృత్రిమ పిండాలను అంతరిక్షంలోకి పంపి, వాటి అభివృద్ధిపై ఒక సంచలన ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. మే 10న లాంగ్ మార్చ్ 7 రాకెట్ ద్వారా ప్రయోగించిన తియాన్‌జౌ-10 మిషన్, ఈ కృత్రిమ పిండాలను తియాన్‌గాంగ్ స్పేస్ స్టేషన్‌కు విజయవంతంగా చేర్చింది. అంతరిక్ష కేంద్రంలో సూక్ష్మ గురుత్వాకర్షణ (మైక్రోగ్రావిటీ) వాతావరణంలో ఈ పిండాల నమూనాలు సుమారు 5 రోజుల పాటు అభివృద్ధి చెందాయి. అనంతరం, తదుపరి విశ్లేషణ కోసం వాటిని ప్రత్యేక పద్ధతిలో భద్రపరిచారు. ఇదే సమయంలో భూమిపై కూడా కొన్ని నమూనాలను పెంచి, అంతరిక్షంలోని వాటితో పోల్చి చూడనున్నారు. ఈ ప్రయోగంలో భాగంగా జెబ్రాఫిష్, ఎలుకల పిండాలను కూడా పంపారు. అయితే, ఇవి నిజమైన మానవ పిండాలు కావని చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ పరిశోధకులు స్పష్టం చేశారు. మానవ మూల కణాల నుంచి ప్రయోగశాలలో సృష్టించిన ఈ నమూనాలు, పిండం అభివృద్ధిలోని తొలి దశలను (సుమారు 14-21 రోజులు) మాత్రమే పోలి ఉంటాయని, ఇవి శిశువుగా మారే అవకాశం లేదని తేల్చి చెప్పారు. అంతరిక్షంలో ఉండే తీవ్రమైన రేడియేషన్, గురుత్వాకర్షణ లేకపోవడం వంటి పరిస్థితులు మానవ పునరుత్పత్తిపై ఎలాంటి ప్రభావం చూపుతాయో తెలుసుకోవడమే ఈ ప్రయోగం ముఖ్య ఉద్దేశం. భవిష్యత్తులో చంద్రుడు, అంగారకుడిపై మానవ కాలనీలు ఏర్పాటు చేయాలన్నా, సుదీర్ఘ అంతరిక్ష ప్రయాణాలు చేపట్టాలన్నా ఈ తరహా పరిశోధనలు అత్యంత కీలకం కానున్నాయి. ఈ ప్రయోగం ఫలితాలు, అంతరిక్షంలో మానవ మనుగడకు సంబంధించిన అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వగలవని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

## ప్రధాని మోదీతో కేరళ నూతన సీఎం సతీశన్ తొలి భేటీ

ఢిల్లీ: కేరళ నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వి.డి. సతీశన్ నేడు ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో తొలిసారి సమావేశమయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి ఘన విజయం సాధించిన తర్వాత కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు నెలకొల్పుకునే దిశగా ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ప్రధాని కార్యాలయంలో సుమారు 20 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరుతూ సీఎం సతీశన్.. ప్రధానికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సమావేశంలో కేరళ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. జయతిలక్ కూడా పాల్గొన్నారు. దశాబ్ద కాలం పాటు అధికారంలో ఉన్న పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్‌ను ఓడించి యూడీఎఫ్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ఈ భేటీ జరగడం రాజకీయంగా ఆసక్తి రేపింది. మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక సహాయం, పెండింగ్‌లో ఉన్న రైల్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. అయితే, భేటీ అనంతరం బయటకు వచ్చిన సతీశన్.. చర్చల వివరాలను వెల్లడించలేదు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీ వచ్చిన ఆయన, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, హోంమంత్రి అమిత్ షా, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లతో కూడా సమావేశం కానున్నారు.

## కర్ణాటక సరిహద్దులో.. 2 బ్రిడ్జి కమ్ బరాజ్‌లు!

హైదరాబాద్: తెలంగాణ--కర్ణాటక సరిహద్దులో రెండు బ్రిడ్జి కమ్ బరాజ్‌లను సంయుక్తంగా నిర్మించాలనే ప్రతిపాదనలపై ఉభయ రాష్ట్రాల మధ్య సంప్రదింపులు ప్రారంభమయ్యాయి. కొల్హార్, కొర్తుకుండ వద్ద కృష్ణా నదిపై 1.08 టీఎంసీల సామర్థ్యంతో ఒక బ్రిడ్జి కమ్ బరాజ్.. తంగడగి గ్రామం వద్ద భీమా నదిపై 1 టీఎంసీ సామర్థ్యంతో మరో బ్రిడ్జి కమ్ బరాజ్ నిర్మించాలనే ప్రతిపాదనలపై రాష్ట్ర సచివాలయంలో రెండు రాష్ట్రాల మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కర్ణాటక చిన్న నీటిపారుదల శాఖ మంత్రి బోసురాజు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. జూరాల ప్రాజెక్టుకు సుమారు 30 కి.మీ.ల ఎగువన కొల్హార్, కొర్తుకుండ వద్ద ఒక బరాజ్, కృష్ణా ప్రధాన పాయలో భీమా నది కలిసే ప్రాంతానికి ఎగువన తంగడగి వద్ద మరో బరాజ్ నిర్మించాలనే ప్రతిపాదనలపై కర్ణాటక అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ బరాజ్‌ల నిర్మాణంతో రెండు రాష్ట్రాలకు ప్రయోజనం కలుగుతుందని కర్ణాటక మంత్రి చెప్పారు. బరాజ్‌ల కుడి వైపు నుంచి కర్ణాటక, ఎడమ వైపు నుంచి తెలంగాణ.. నీళ్లను మళ్లించుకోవచ్చని, వేసవిలో తాగునీటి అవసరాల కోసం పంపింగ్ చేసుకోవచ్చని సూచించారు. అయితే ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రజా ప్రతినిధుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో సమగ్ర అధ్యయనం కోసం నీటిపారుదల శాఖ కార్యదర్శి, ఈఎన్‌సీ (జనరల్), ఇతర నిపుణులతో ఒక కమిటీ వేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. రెండు రాష్ట్రాలకు ప్రయోజనం కలిగించే నిర్ణయం తీసుకుంటామని, ఈ మేరకు ఒప్పందం చేసుకుంటామని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలగకుండా ప్రతిపాదనలను కర్ణాటక మంత్రికి వివరించామని ఉత్తమ్ మీడియాకు తెలిపారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే ప్రతిపాదనలను ఆ రాష్ట్రం ముందు ఉంచినట్టు వెల్లడించారు. ఈ చర్చల్లో సాధించిన పురోగతిని సీఎం రేవంత్‌రెడ్డికి వివరించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కృష్ణా, భీమా నదులపై బరాజ్‌లు నిర్మిస్తే దిగువన ఉన్న జూరాల ప్రాజెక్టుకు వరదలు లేనప్పుడు వచ్చే రీజనరేటెడ్ నీళ్ల ప్రవాహానికి అడ్డంకి ఏర్పడుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆందోళన వ్యక్తం చేసినట్టు తెలిసింది. ప్రధానంగా బీమా నదిపై ఇప్పటికే కర్ణాటక ఇబ్బడిముబ్బడిగా ప్రాజెక్టులు నిర్మించడంతో జూరాల ప్రాజెక్టుకు వరద తగ్గిపోయిందని ఆయన అన్నారు. కృష్ణా, భీమా నదులపై ఎగువన కర్ణాటకలో ఇప్పటికే కట్టిన ప్రాజెక్టులతో వర్షాభావ సంవత్సరాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు కరువు పీడిత మక్తల్ నియోజకవర్గానికి తాగు, సాగునీటి సరఫరా కోసం ఈ రెండు బరాజ్‌లను నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి వాకిటి శ్రీహరి కోరారు. కర్ణాటకలోని ఆల్మట్టి బరాజ్ ఎత్తు పెంచడానికి ఆ రాష్ట్రం తీసుకుంటున్న చర్యలతో తమ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోందని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు పలువురు కర్ణాటక మంత్రిని నిలదీసినట్టు తెలిసింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతాంగానికి కీలకమైన ఆర్డీఎస్ ఆధునికీకరణ ప్రాజెక్టుకు కర్ణాటక సహకరించడం లేదని ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేయగా, ఈ విషయంలో ఏపీ సహకరించడం లేదని కర్ణాటక మంత్రి బదులిచ్చారు. ప్రాజెక్టు పనులకు అవసరమైన నిధులు విడుదల చేస్తే సహకరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో రాయచూర్ ఎంపీ జి.కుమార్‌నాయక్, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, రాయచూర్ రూరల్ ఎమ్మెల్యే బసన్నగౌడ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మేఘారెడ్డి, శివకుమార్‌రెడ్డి, వంశీకృష్ణ, నీటిపారుదల శాఖ కార్యదర్శి ఇ.శ్రీధర్, సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తుతున్న తిరుమల..
## కిలోమీటర్ల మేర క్యూలైన్లు

తిరుపతి: వేసవి సెలవులు ముగుస్తుండటంతో తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. స్వామి వారి దర్శనం కోసం భక్తులు పోటెత్తుతున్నారు. ఈ ఉదయం 7 గంటల సమయానికే ఉచిత సర్వదర్శనం కోసం వచ్చిన భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోయి, క్యూలైన్లు శిలాతోరణం వరకు కిలోమీటర్ల మేర విస్తరించాయి. ఉదయం 8 గంటల తర్వాత క్యూలైన్లలోకి ప్రవేశించిన భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి దాదాపు 18 నుండి 24 గంటల సుదీర్ఘ సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. అలాగే రూ.300 శీఘ్రదర్శనానికి 3 నుండి 5 గంటలు, సర్వదర్శనం టోకెన్లు ఉన్న భక్తులకు 4 నుండి 6 గంటల సమయం పడుతోందని పేర్కొన్నారు. మరోవైపు, నిన్న ఒక్కరోజే మొత్తం 89,399 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారికి 49,985 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీకి రూ.4.92 కోట్ల ఆదాయం సమకూరింది. నిన్న రికార్డు స్థాయిలో భక్తులకు 4.88 లక్షల లడ్డూలను విక్రయించారు. అలాగే తిరుమలలోని టీటీడీ అంబులెన్స్, ఆసుపత్రి కేంద్రాలలో నిన్న 3,751 మంది భక్తులు వైద్య చికిత్సలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# మే 27, 28 తేదీల్లో... టీడీపీ సరికొత్త మహానాడుకు సర్వం సిద్ధం

మొదటి పేజి తరువాయి

డిజిటల్ సాంకేతికత ద్వారా అనుసంధానించి, లక్షలాది మంది కార్యకర్తలను భాగస్వాములను చేయనున్నారు. 'స్త్రీశక్తి'ని ప్రధాన ఇతివృత్తంగా తీసుకుని ఈ మహానాడు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రధాని పిలుపుతో ప్రణాళికలో మార్పు

వాస్తవానికి ఈ ఏడాది మహానాడును నెల్లూరులో మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించాలని టీడీపీ మొదట ప్రణాళిక రచించింది. అయితే, పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దేశ పౌరులు ఖర్చులు తగ్గించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును స్ఫూర్తిగా తీసుకున్నట్లు పల్లా శ్రీనివాస రావు వివరించారు. దేశ యోగక్షేమాలను దృష్టిలో ఉంచుకుని, భారీ ఖర్చుతో కూడిన భౌతిక కార్యక్రమాన్ని రద్దు చేసుకుని, హైబ్రిడ్ విధానంలో నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మార్పు ద్వారా ఆదా అయిన నిధులను పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తామని తెలిపారు. ఈ నిర్ణయం దేశం కోసం టీడీపీ వేస్తున్న డిజిటల్ అడుగులకు నిదర్శనమని ఆయన అభివర్ణించారు.

లోకేష్ మార్క్.. డిజిటల్ విప్లవం

ఈ హైబ్రిడ్ మహానాడు ఆలోచన వెనుక పార్టీ యువ నాయకుడు, హార్వర్డ్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి నారా లోకేష్ దార్శనికత ఉందని పల్లా తెలిపారు. ఆయన అనుభవం, సాంకేతిక పరిజ్ఞానంతో తెలుగుదేశం పార్టీని డిజిటల్ యుగంలోకి నడిపిస్తున్నారని కొనియాడారు. సుమారు రెండు వేల క్లస్టర్ల ద్వారా లక్షలాది మంది కార్యకర్తలను ఏకకాలంలో అనుసంధానించడం ఒక ప్రాంతీయ పార్టీకి రికార్డు అని, ఇది దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మక ఘట్టంగా నిలిచిపోతుందని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ నిర్వహించనున్న ఈ హైబ్రిడ్ మహానాడుపై ఇతర రాజకీయ పార్టీల్లోనూ తీవ్ర ఆసక్తి నెలకొందని ఆయన వ్యాఖ్యానించారు.

హైబ్రిడ్ మహానాడు ఇలా..

మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు, నారా లోకేష్ సహా ముఖ్య నేతలు పరిమిత సంఖ్యలో భౌతికంగా పాల్గొంటారు. రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 1,848 క్లస్టర్ల వద్ద భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి, కేంద్ర కార్యాలయంలో జరిగే కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. ప్రతి క్లస్టర్ నుంచి ఎంపిక చేసిన కార్యకర్తలు, నేతలు నేరుగా చంద్రబాబు, లోకేష్‌లతో మాట్లాడే అవకాశం కల్పిస్తారు. దీనివల్ల ప్రతి కార్యకర్త నేరుగా మహానాడులో పాల్గొన్న అనుభూతి పొందుతాడని పార్టీ భావిస్తోంది. గతంలో వేలాది మంది మాత్రమే పాల్గొనే అవకాశం ఉండగా, ఈసారి లక్షలాది మందికి మహానాడు చేరువ కానుంది.

### స్త్రీశక్తి, ఇతర అంశాలపై చర్చ

ఈ ఏడాది మహానాడులో 'స్త్రీశక్తి' ప్రధాన అంశంగా ఉండనుంది. మహిళా సంక్షేమం కోసం టీడీపీ గతంలో చేసిన కృషి, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించనున్నారు. దీంతో పాటు 'కాక్రోచ్ జనతాపార్టీ' వంటి రాజకీయ అంశాలు, ఆరోగ్యకరమైన సోషల్ మీడియా వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలపై కూడా చర్చలు, తీర్మానాలు ఉంటాయని పల్లా శ్రీనివాస రావు తెలిపారు.

### సర్వం సిద్ధం.. కట్టుదిట్టమైన ఏర్పాట్లు

ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మహానాడు కార్యక్రమాలు జరుగుతాయి. ప్రతి క్లస్టర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి, 'మా తెలుగుతల్లికి మల్లెపూదండ' గీతాలాపనతో కార్యక్రమాలు ప్రారంభిస్తారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని, గత 10 రోజులుగా తాను కేంద్ర కార్యాలయం నుంచే ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నానని పల్లా వివరించారు. కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, తెలుగు జాతి గర్వించే ఈ పసుపు పండుగను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

మొదటి పేజి తరువాయి

స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీలు) మహిళలను పారిశ్రామిక రంగంలోకి తీసుకురావడంలో భాగంగా మహిళల ఆధ్వర్యంలో రైస్ మిల్లుల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ఇందుకోసం అవసరమైన భూమి, బ్యాంకు రుణాలు, ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తుంది. మహిళా సంఘాలు మండలాల్లో గోడౌన్లు, లాజిస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవాలి. వీటి కోసం వంద ఎకరాల వరకు భూములు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రైస్ మిల్లులు, గోడౌన్ల కోసం సున్నా వడ్డీతో బ్యాంక్ లింకేజీ ఏర్పాటు చేసి కావాల్సిన రుణాలను మంజూరు చేస్తాం. అలాగే మహిళా సంఘాలతో మహిళా శక్తి సూపర్ బజార్లు కార్పొరేట్ తరహాలో ఏర్పాటు చేస్తాం. ఈ బజార్లలో రాష్ట్ర ప్రభుత్వం కూడా వాటాదారుగా ఉంటుంది. వీటిల్లో నాణ్యమైన వస్తువులు దొరికేలా చూడాలి. పట్టణ ప్రాంతాల్లో వీటి కోసం ప్రభుత్వ భూములను చాలా తక్కువ ధరకు లీజుకు ఇస్తాం. ఇవి దేశంలోనే బెస్ట్ సూపర్ బజార్లుగా తయారు కావాలి. డీమార్ట్, బిగ్ బజార్‌ల కంటే బెస్ట్‌గా మహిళా శక్తి సూపర్ బజార్లు ఉండాలి..' అని సీఎం అన్నారు.

తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తమ ప్రభుత్వం ఏర్పడిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. మళ్లీ ఈ సర్కార్‌ను అధికారంలోకి తీసుకువచ్చే శక్తి మహిళలకు ఉందని అన్నారు. రాష్ట్ర మహిళా శక్తిని దేశానికి ఆదర్శంగా నిలబెట్టాలనేది తమ ప్రభుత్వ సంకల్పమని, మారుమూల గ్రామాల్లోని మహిళలు కూడా ఆర్థికంగా నిలబడాలన్నదే తమ ప్రయత్నమని చెప్పారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని అన్నారు. 'మహిళలు ఆర్థికంగా నిలబడితే కుటుంబం నిలబడుతుంది.. కుటుంబం నిలబడితే గ్రామం బలపడుతుంది, గ్రామం బలపడితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడు రాష్ట్రం ఆర్థికంగా నిలబడుతుంది. ఈ దిశలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తోంది..' అని అన్నారు. సోమవారం సచివాలయంలో..ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాల ప్రారంభం సందర్భంగా..8 వేల ఇందిరా స్త్రీ శక్తి భవనాల నిర్మాణానికి సీఎం స్విచ్ నొక్కి వర్చువల్‌గా శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

5వ తేదీన మహిళలకు మరో 553 బస్సులు

'మహిళలను బస్సుల యజమానులను చేయాలని వెయ్యి బస్సులు కొనుగోలు చేసి ఆర్?టసీకి అద్దెకు ఇచ్చాం. అదే విధంగా జూన్ 5న పరేడ్ గ్రౌండ్స్‌లో మహిళా సంఘాల ద్వారా నడిచే మరో 553 బస్సులను ప్రారంభిస్తున్నాం.

మిల్లుల గోడౌన్లలో ధాన్యం నిల్వ చేయం

భవిష్యత్తులో మిల్లుల గోడౌన్లలో ధాన్యం నిల్వలు పెట్టం. మహిళా ఎస్‌హెచ్‌జీలు వడ్లు కొనుగోలు చేసి బియ్యం ప్రభుత్వానికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. ఆడబిడ్డలు ప్రతి గింజకు జవాబుదారిగా ఉంటారు.

ఇకపై రూ.10 లక్షల వరకు బ్యాంక్ లింకేజీ రుణాలు

సోలార్ ఎనర్జీ అనగానే అదానీ, అంబానీ గుర్తుకు వస్తారు. అలాంటిది రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్లను మహిళా సంఘాలతో ఏర్పాటు చేయిస్తోంది. రిలయన్స్ వాళ్లు చేసే పెట్రోల్ బంక్ వ్యాపారాన్ని కూడా మహిళా స్వయం సహాయ సంఘాలతో చేయిస్తున్నాం. మహిళలకు సంబంధించి రూ. 5 లక్షల వరకున్న బ్యాంక్ లింకేజీ లోన్లను రూ.10 లక్షలకు పెంచుతున్నాం. మహిళలు తాము తీసుకున్న ప్రతి రూపాయిని నిక్కచ్చిగా చెల్లించి ముందుకు వెళ్తున్నారు. లోన్లు తీసుకున్న వ్యాపారులు మాత్రం ఎగ్గొట్టి పారిపోతున్నారు..' అని ముఖ్యమంత్రి అన్నారు.

## వికసిత భారత్ లక్ష్యానికి ఈ 12 ఏళ్ల పాలనే పునాది

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నిన్నటితో 12 సంవత్సరాలు పూర్తయింది. ఈ దశాబ్ద కాలానికి పైబడిన ప్రస్థానాన్ని సుపరిపాలన, అభివృద్ధి, జాతీయ పరివర్తనకు చిరునామాగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభివర్ణించింది. ఈ మైలురాయిని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా భారీ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. తమ ప్రభుత్వం సాధించిన '22 ముఖ్యమైన విజయాలను' ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు కేంద్ర మంత్రులు, బీజేపీ ముఖ్యమంత్రులు, ఎంపీలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ 12 ఏళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల విస్తరణ, ఆర్థిక సంస్కరణలు, డిజిటల్ పాలన, విదేశాంగ విధానంలో సాధించిన విజయాలు, సామాజిక రంగంలో చేపట్టిన కార్యక్రమాలను ఈ ప్రచారం ద్వారా ప్రజలకు వివరించనున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ 12 ఏళ్ల ప్రస్థానాన్ని 'సంకల్పం నుంచి సాఫల్యం వరకు' సాగిన యాత్రగా అభివర్ణించారు. "2014 మే 26న ప్రారంభమైన ఈ శకం కేవలం ప్రభుత్వ మార్పు కాదు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం తిరిగి పొందిన ఆత్మవిశ్వాసం, సాంస్కృతిక పునరుజ్జీవనానికి చారిత్రక ఘట్టం" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' అనే మంత్రంతో పాటు అంత్యోదయ స్ఫూర్తితో ప్రభుత్వం పాలన సాగించిందని, సామాన్యుడి జీవితంలో మార్పు తెచ్చిందని అన్నారు. 'వికాస్ భీ, విరాసత్ భీ' (అభివృద్ధి, వారసత్వం) రెండింటినీ సమతుల్యం చేశారని, ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపడం ద్వారా దేశం ఇప్పుడు మరింత సురక్షితంగా ఉందని తెలిపారు. 2047 నాటికి 'వికసిత భారత్' నిర్మాణానికి ఈ 12 ఏళ్ల పాలనే బలమైన పునాది అని ఆయన పేర్కొన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ.. 2014 మే 26న భారతదేశ అభివృద్ధి, నాగరిక ప్రస్థానంలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైందని అన్నారు. "ఆర్థికాభివృద్ధి, సామాజిక సంక్షేమం నుంచి ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ పరివర్తన వరకు, మౌలిక సదుపాయాల నుంచి బలమైన జాతీయ భద్రత వరకు ప్రతి రంగంలోనూ దేశం అపూర్వమైన వేగంతో పురోగమించింది" అని ఆయన వ్యాఖ్యానించారు. దేశ వృద్ధి ఇప్పుడు మరింత విస్తృతమైనదిగా, సమ్మిళితమైనదిగా మారిందన్నారు. దశాబ్దాలుగా తెరమరుగైన కోట్లాది మంది ప్రజలు దేశాభివృద్ధిలో భాగస్వాములయ్యారని, మోదీ ఒక నిజమైన 'ప్రధాన్-సేవక్' అని కొనియాడారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. గడిచిన 12 ఏళ్లు సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి అంకితమైనవని అన్నారు. ఒకప్పుడు దేశం ఎదుర్కొన్న 'విధానాల పక్షవాతం' నుంచి బయటపడి 'సంస్కరణ, పనితీరు, పరివర్తన' మంత్రంతో ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ కాలాన్ని భారతదేశ పునర్నిర్మాణానికి, ప్రజా సంక్షేమానికి ఒక 'స్వర్ణయుగం'గా అభివర్ణించారు. జన్ ధన్ ఖాతాల నుంచి ఆయుష్మాన్ భారత్ వరకు, పీఎం ఆవాస్ యోజన నుంచి డిజిటల్ ఇండియా వరకు ఎన్నో పథకాలతో ప్రధాని మోదీ అభివృద్ధి, సంక్షేమాలలో కొత్త అధ్యాయాన్ని లిఖించారని ప్రశంసించారు.

## ప్రధాని మోదీకి సీఎం విజయ్ లేఖ..?

మేకెదాటు దగ్గర కర్ణాటక ప్రభుత్వం డ్యామ్ నిర్మించాలని చూస్తోంది. ఈ ప్రతిపాదనను తిరస్కరించాలని సీఎం విజయ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. కర్ణాటక అక్కడ భూమి పూజకు ఏర్పాట్లు చేస్తోందని లేఖలో పేర్కొన్నారు. కావేరీ నీటి వివాద ట్రైబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను కర్ణాటక ఉల్లంఘిస్తోందని విజయ్ ఆరోపించారు. ఈ ఆదేశాలను గతంలో సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని తెలిపారు. ఎగువన ఉన్న రాష్ట్రాలు దిగువ రాష్ట్రాల అనుమతి లేకుండా కొత్తగా ఎలాంటి జలాశయాలు నిర్మించొద్దని పేర్కొన్నారు. తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల అంగీకారం కర్ణాటకకు తప్పనిసరని వివరించారు. ట్రైబ్యునల్ అనుమతించిన ప్రాజెక్టుల జాబితాలో మేకెదాటు లేదని సీఎం విజయ్ పేర్కొన్నారు. కావేరీ బేసిన్‌లో ఇప్పటికే నీటి కొరత ఉందని లేఖలో రాశారు. ఉన్న నీటిని ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు కేటాయించారని తెలిపారు. ఇప్పుడు కొత్తగా భారీ జలాశయం నిర్మించడం సుప్రీంకోర్టు తీర్పును ధిక్కరించడమే అవుతుందని హెచ్చరించారు. కాగా, త్వరలోనే విజయ్ ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసే అవకాశం ఉంది.

## గోదావరి, కృష్ణమ్మ వెలవెల అని పాడుకోవాల్సిన దుస్థితి వచ్చింది

మొదటి పేజి తరువాయి

'మా తెలుగు తల్లి' గేయంలో.. గోదావరి, కృష్ణమ్మల 'గలగల'లు అని ఎంతో గర్వంగా పాడుకుంటాం. కానీ, నేడు పరిశ్రమల వ్యర్థాలతో నదులు మురికికూపాలుగా మారుతున్న తీరు చూస్తుంటే.. భవిష్యత్తులో గోదావరి, కృష్ణమ్మ 'వెలవెల' అని పాడుకోవాల్సిన దుస్థితి కనిపిస్తోంది" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అటు రాజకీయ, ఇటు సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. పరిశ్రమల నుంచి వెలువడుతున్న విష వ్యర్థాలు నేరుగా పవిత్ర గోదావరి నదిలో కలవడం పట్ల పవన్ కళ్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నదిలోని కలుషిత నీటి నమూనాలను (శాంపిల్స్) తక్షణమే సేకరించి ల్యాబ్ పరీక్షలకు పంపాలని అధికారులను ఆదేశించారు. ఆ నివేదికలు చేతికి వచ్చిన వెంటనే పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించిన ఫ్యాక్టరీలపై కఠినమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. నదులను కలుషితం చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు. దశాబ్దాలుగా నగరానికి శాపంగా మారిన ఈ కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని పవన్ తెలిపారు. ఇందులో భాగంగానే గోదావరి కాలుష్య నివారణ కోసం ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం అధికారికంగా ప్రకటించారు. ఈ టాస్క్‌ఫోర్స్ నదిలోకి వ్యర్థాల విడుదలను నిరంతరం పర్యవేక్షిస్తుందని, కాలుష్య నియంత్రణ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించినా పారిశ్రామికవేత్తలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేలా వ్యవస్థను బలోపేతం చేయనున్నట్లు స్పష్టం చేశారు.

## కర్ణాటక పీఠంపై ఉత్కంఠ..
## డీకే శివకుమార్ వైపు ప్రియాంక మొగ్గు?

కర్ణాటక : కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలు మళ్లీ జోరందుకున్నాయి. ప్రస్తుత సీఎం సిద్ధరామయ్య స్థానంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టాలని అధిష్ఠానం యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ఢిల్లీలో కీలక నేతల మధ్య సుదీర్ఘ చర్చలు నడుస్తున్నట్లు తెలుస్తోంది.

### ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతల హడావుడి

కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌లు ఢిల్లీ చేరుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ వీరితో విడివిడిగా సమావేశమైనట్లు సమాచారం. 2028 ఎన్నికల లోపు ఇద్దరు నేతల మధ్య విభేదాలు పార్టీని దెబ్బతీయకుండా చూడాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు టాక్. డీకే శివకుమార్‌కు సీఎం పదవి ఇవ్వాలని ప్రియాంకా గాంధీ గట్టిగా పట్టుబడుతున్నట్లు కాంగ్రెస్ వర్గాల ద్వారా తెలుస్తోంది. రాబోయే 72 గంటల్లో దీనిపై స్పష్టత వచ్చే ఛాన్స్ ఉందని భావిస్తున్నారు. ఊహాగానాలు సహజమేనని సిద్ధరామయ్య కొట్టిపారేయగా మంచి రోజులు వస్తాయని డీకే శివకుమార్ వ్యాఖ్యానించడం గమనార్హం.

### మార్పునకు కారణాలు

సిద్ధరామయ్య వయస్సు 2028 నాటికి 80 ఏళ్లకు చేరుకుంటుంది. ప్రభుత్వ పాలనపై అసంతృప్తి, వ్యతిరేకత పెరుగుతోందని సర్వేలు చెబుతున్నట్లు టాక్ నడుస్తోంది. సిద్ధరామయ్యకు అహిందా (వెనుకబడిన, దళిత, మైనారిటీ) వర్గాల మద్దతు బలంగా ఉంది. అందుకే ఆయన్ను నొప్పించకుండా రాజ్యసభ సీటు ఇచ్చి కుమారుడికి మంత్రి పదవి ఇవ్వాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

### డీకే శివకుమార్‌కు ఉన్న బలాలు

డీకే శివకుమార్‌కు వొక్కలిగ సామాజికవర్గంలో మంచి పట్టు ఉంది. ఆయన్ను సీఎం చేస్తే జేడీఎస్, బీజేపీ ఓటు బ్యాంకును దెబ్బతీయొచ్చని కాంగ్రెస్ అంచనా వేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన కేపీసీసీ అధ్యక్షుడిగా, డిప్యూటీ సీఎంగా రెండు కీలక పదవుల్లో ఉన్నారు. అయితే ఆయనపై ఉన్న అవినీతి ఆరోపణలు ప్రతిపక్షాలకు ఆయుధంగా మారే ప్రమాదం కూడా ఉందనే చర్చ నడుస్తోంది.

## పుణ్యం మాట దేవుడెరుగు..
## రోగాలు మాత్రం కచ్చితంగా వస్తాయి: పవన్ కల్యాణ్

రాజమండ్రి: రాజమండ్రిలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రెండో రోజు కూడా క్షేత్రస్థాయిలో కాలుష్య పరిస్థితిపై తనిఖీలు చేపట్టారు. వెంకటనగరం సమీపంలోని ఆంధ్ర పేపర్ మిల్స్ నుంచి పారిశ్రామిక వ్యర్థాలు నదిలో కలిసే ప్రాంతాన్ని ఆయన బోటులో వెళ్లి స్వయంగా పరిశీలించారు. అక్కడ అధికారులతో నీటి నమూనాలను (శాంపిల్స్) సేకరింపజేశారు. ఈ సందర్భంగా పవన్ తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. "పవిత్ర గోదావరిలో పారిశ్రామిక వ్యర్థాలు కలవడం దారుణం. పుష్కరాల వేళ ఈ నీటిలో స్నానం చేస్తే పుణ్యం మాట దేవుడెరుగు... రోగాలు మాత్రం కచ్చితంగా వస్తాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఏలూరులో తాగునీటి కాలుష్యం కారణంగా జరిగిన ప్రమాదాలను గుర్తు చేస్తూ, రాష్ట్ర ప్రగతికి పరిశ్రమలు ఎంత అవసరమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ కాలుష్య సమస్యపై త్వరలోనే అసెంబ్లీ, కేబినెట్ సమావేశాల్లో చర్చిస్తామన్నారు. పుష్కరాల రేవులను కేవలం అందంగా తీర్చిదిద్దడమే కాదు, నది కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా ఉందని మంత్రి కందుల దుర్గేష్‌ను ఉద్దేశించి పవన్ అన్నారు. పేపర్ మిల్స్ కాలుష్యంపై తాము నిఘా ఉంచామని, అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నామని చెప్పారు.

## రూ.వెయ్యి కోట్ల స్కామ్.. ప్రభుత్వ భూములు
## ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు: హరీశ్‌రావు

హైదరాబాద్: రూ.వెయ్యి కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. శంషాబాద్ మండలం పెద్దషాపూర్‌లో 170 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదని ఆర్డీవో పేర్కొన్న నాలుగు రోజుల వ్యవధిలో అక్కడి తహసీల్దార్ పట్టా భూమిగా ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. రూ.వెయ్యి కోట్ల స్కామ్ జరిగితే.. తహసీల్దార్‌ను బదిలీ చేసి చేతులు దులిపేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, నేతలు ఎల్.రమణ, ముఠా గోపాల్‌తో కలిసి హరీశ్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు.

### అంత ధైర్యం తహసీల్దార్‌కు ఎక్కడిది?

"పెద్దషాపూర్‌లో 170 ఎకరాలు ప్రభుత్వ భూమి అని ఆర్డీవో స్పష్టంగా హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. దానికి భిన్నంగా పట్టా భూమిగా పేర్కొంటూ రాత్రికి రాత్రే భూభారతిలో ప్రైవేటు భూమిగా చేర్చారు. ఆర్డీవో ఆదేశాలను ధిక్కరించి ఆర్డర్ ఇచ్చే ధైర్యం తహసీల్దార్‌కు ఎక్కడిది? ప్రైవేటు వ్యక్తులకు భూములను ధారాదత్తం చేస్తే ఆయన్ను కాపాడుతోంది ఎవరు? తహసీల్దార్‌పై గతంలో ఏసీబీ దాడులు జరిగినా చర్యలు తీసుకోలేదు. దీని వెనుక ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన వ్యక్తి ఉన్నారు.

భూభారతిలో ఎంట్రీ జరగాలంటే కలెక్టర్, సీసీఎల్ఏ అనుమతి ఉండాలి. దీని వెనుక ప్రభుత్వ పెద్దలు ఎవరున్నారు? ఉన్నతాధికారుల ప్రమేయం లేకుండా శంషాబాద్‌లో రూ.కోట్ల విలువైన 170 ఎకరాల భూమిని కట్టబెట్టే చేసే ధైర్యం తహసీల్దార్‌కు ఉంటుందా? ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరిపించాలి. తహసీల్దార్‌ను డిస్మిస్ చేయాలి. ఆ భూములను వెంటనే భూభారతిలో నిషేధిత జాబితాలో చేర్చాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి



పులిచెర్ల, మే 26, (నేటి శుభోదయ): చిత్తూరు జిల్లా పులిచర్ల మండలం, వంకమద్దివారిపల్లిలో ప్రభుత్వ పాఠశాల బడి ఈడు పిల్లల ప్రవేశోత్సవ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు సిద్ధరామయ్య, పోకల తాతయ్య మాట్లాడుతూ ప్రతి చిన్నారిని తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పుష్టికరమైన మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, డిజిటల్ విద్య వంటి అనేక సౌకర్యాలు అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ మధుసూదన్ నాయుడు, డీసీఈబీ కార్యదర్శి హేమాద్రి, సీఆర్పీలు వేణుగోపాల్, మునీశ్వర్ పాల్గొన్నారు.

## "ఆపరేషన్ క్లీన్ స్వీప్" 4వ రోజు రైల్వే స్టేషన్ రోడ్డులో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులులి




తాడేపల్లిగూడెం మే 26 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం తాడేపల్లిగూడెం పురపాలక సంఘంలో 4వ రోజు విజయవంతంగా నిర్వహించారు. ఈ రోజు మున్సిపల్ కమిషనర్ వీ. ఏసుబాబు ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ రోడ్డులో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.రైల్వే స్టేషన్ రోడ్డు శుభ్రత రైలు ప్రయాణికులు ఎక్కువగా వచ్చే రైల్వే స్టేషన్ రోడ్డులో ఇరువైపులా పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, దుమ్మును జేసీబీలు, ట్రాక్టర్ల సాయంతో పూర్తిగా తొలగించారు. 2. డ్రైనేజీ పనులు: రోడ్డు వెంబడి ఉన్న మురుగు కాల్వల్లో పూడిక తీసి, నీరు నిలవకుండా చర్యలు చేపట్టారు. దుర్వాసన, దోమల బెడద లేకుండా ఎబ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్ చల్లారు. 3.భారీగా పాల్గొన్న సిబ్బంది: మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, శానిటేషన్ కార్మికులు, సచివాలయ సిబ్బంది, స్థానిక వ్యాపారులు, ఆటో డ్రైవర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రమదానం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ వీ. ఏసుబాబు మాట్లాడుతూ "పట్టణానికి ముఖద్వారం లాంటి రైల్వే స్టేషన్ రోడ్డు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ 4వ రోజున ఈ రోడ్డును ఎంచుకుని పూర్తిగా శుభ్రం చేసామన్నారు. వ్యాపారులు షాపుల ముందు చెత్త వేయకుండా డస్ట్‌బిన్లు వాడాలి. ప్రజల సహకారంతో తాడేపల్లిగూడెంను స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుతాం అని ఆయన తెలిపారు.గత నాలుగు రోజులుగా నిర్విరామంగా సాగుతున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వస్తోందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు వర్ధనపల్లి కాశి, టిడిపి పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు, చాపల రమేష్, కృష్ణమోహన్, ప్రసాద్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## "దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన "ఇంధన పొదుపు

### - మన దేశం- మన బాధ్యత గొర్రెల శ్రీధర్"




తాడేపల్లిగూడెం మే 26 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: మన రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని?నెల్లూరులో భారీ బహిరంగ సభ జరగాల్సిన 'మహానాడు - పండుగను ఇంధన పొదుపు ధ్యేయంగా... ఈసారి ప్రతి నియోజకవర్గంలోని ఆయా క్లస్టర్ విభాగాలలో "ఆన్‌లైన్ పద్ధతిలోనిర్వహించుకుంటున్నామని టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గొర్రెల శ్రీధర్ అన్నారు.?మన నాయకుడి పిలుపు మేరకు "ప్రతి కార్యకర్త తన ఇంటిపై గర్వంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి, మన పసుపు సైన్యం అంకితభావాన్ని, అభిమానాన్ని చాటుకోవాలని ఆయన కోరారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ తమ్ముళ్లకు, చెల్లెమ్మలకు మన తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ వలవల బాబ్జీ ఆధ్వర్యంలో క్లస్టర్ పద్ధతిలో ఈ పసుపు పండుగ అత్యంత వైభవంగా జరగబోతుందని అన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అందరూ కూడా ఈ "ఆన్‌లైన్ మహానాడు"లో చురుగ్గా పాల్గొని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నానని గొర్రెల శ్రీధర్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "తాడేపల్లిగూడెం ఏరియా హాస్పటల్ లో రోగులను రాబందులాగా పొడుచుకు తింటున్న ప్రైవేట్ అంబులెన్సులు"

తాడేపల్లిగూడెం మే 26 (అవినాష్ మారంపూడి నేటి-శుభోదయ)::: తాడేపల్లిగూడెం ఏరియా హాస్పిటల్ లోబయట అంబులెన్స్‌కు పర్మిషన్ లేదంటూ హుకుం జారీ చేస్తున్నారని ఏరియా హాస్పిటల్ అంబులెన్స్ యూనియన్ ఇష్టారాజ్యం ఎవరు ఇస్తున్నారని పలువురు రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. యూనియన్ పేరుతో అధిక మొత్తంలో రోగుల వద్ద పిండి వసూలు చేస్తున్న పట్టించుకోని ఆస్పత్రి వర్గాలని పలువురు ఆరోపిస్తున్నారు.బయట అంబులెన్స్ లో రోగులను తరలించాలన్న, మృతదేహాలను తరలించాలన్న యూనియన్ కి పైకం కట్టాల్సిందే అంటున్న అంబులెన్సు యూనియన్ నాయకులు డిమాండ్ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ఒక్క మృతదేహాన్ని తరలించాలంటే 30 నుంచి 50 వేలు వసూలు చేస్తున్నారంటూ, ఇప్పటికైనా ఈ అంబులెన్స్ వారి దౌర్జన్యాలను అరికట్టాలని కొలువురు డిమాండ్ చేస్తున్నారు. ఏరియా హాస్పిటల్ లో ప్రైవేట్ అంబులెన్సులు నడుపుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు. వీరిపై చట్టపరమైన నియమ నిబంధనలు పాటించి రోగులకు అనుగుణంగా అంబులెన్సులు నడపాలని పలువురు రోగుల సంబంధికులు డిమాండ్ చేస్తున్నారు.

## విజయవాడ నడిబొడ్డున స్వర్గీయ వంగవీటి రంగా విగ్రహ ఏర్పాటుకు తోడ్పాటు

### : ఎం పి వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నగరం నడిబొడ్డున స్వర్గీయ వంగవీటి మోహన రంగారావు భారీ విగ్రహాలను నెలకొల్పేందుకు తోడ్పాటు అందిస్తానని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హామీనిచ్చారు. కాపు జాగృతి అధ్యక్షులు చందు జనార్ధన్ ఆధ్వర్యాన రాధా-రంగా మిత్రమండలి ప్రముఖులు హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో మంగళవారం ఎంపీ రవిచంద్రను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చెన్నుపాటి శ్రీనివాసరావు, చింతల రామారావు (బాబీ), చింతల శ్రీనివాసరావు, సుంకర రవికుమార్ (చంటి), అడబాల సాంబశివరావు, సత్యనారాయణ తదితరుల విజ్ఞప్తి మేరకు ఎంపీ రవిచంద్ర సానుకూలంగా స్పందించారు. విజయవాడ నగరం నడిబొడ్డున దివంగత నేత రంగా రెండు భారీ విగ్రహాలను నెలకొల్పేందుకు బ్లాక్ గ్రానైట్ అందజేయాల్సిందిగా ఎంపీ రవిచంద్రను వారు కోరారు.ఈ సందర్భంగా ఆయన వెంటనే సానుకూలంగా స్పందిస్తూ ఢిల్లీలోని నేషనల్ పోలీస్ మోమోరియల్ కు 370 మెట్రిక్ టన్నుల,కర్తవ్యపథ్ వద్ద నెలకొల్పిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ఖమ్మం క్వారీ నుంచే బ్లాక్ గ్రానైట్ పంపించానని పేర్కొన్నారు. దివంగత నేత రంగా విగ్రహాలను నెలకొల్పేందుకు ఎంపిక చేసుకున్న గ్రానైట్ అందజేస్తానని ఎంపీ రవిచంద్ర హామీనిచ్చారు. ఈ సందర్భంగా వారు ఎంపీ వద్దిరాజు, మున్నూరుకాపు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన శీలంశెట్టి వీరభద్రంలను శాలువాతో సత్కరించారు.

## మహానాడును పండుగలా జరుపుకోవాలి

### - ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకుడు శొంఠి శివరామప్రసాద్ గౌడ్




పెనమలూరు, మే 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) మహానాడు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఒక పండుగ లాంటిదని, అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన నాటి నుండి ప్రతి సంవత్సరం మహానాడు కార్యక్రమం ఒక పండుగలా జరుపుకుంటున్నామని ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకుడు, రాష్ట్ర గౌడ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈనెల 28న జరగబోయే మహానాడు కార్యక్రమాల పర్యవేక్షణ నిమిత్తం రాష్ట్ర కార్యాలయం నియమించిందని, ప్రత్తిపాడు నియోజకవర్గంలోని 12 క్లస్టర్లతో జూమ్ మీటింగ్ పెట్టి, రాష్ట్ర పార్టీ పంపించిన మెటీరియల్ ను స్థానిక శాసన సభ్యుని ద్వారా క్లస్టర్లకు అందచేసి కల్యాణ మండపాలను ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ యుద్ధం కారణంగా పెట్రోలు, డీజిల్, గ్యాస్ కొరత ఏర్పడటం వల్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచనల మేరకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మహానాడు కార్యక్రమం జూమ్ మీటింగ్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశాలతో ప్రతి నియోజకవర్గంలో క్లస్టర్ల ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు అని తెలిపారు. మహానాడు కార్యక్రమం 27, 28 తారీకులు రెండు రోజులు జరుగుతాయని, క్లస్టర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం కళ్యాణ మండపాలలో స్క్రీన్ లు ఏర్పాటుచేసి, జూమ్ మీటింగ్ ద్వారా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అన్ని నియోజక వర్గాల నాయకులతో, కార్యకర్తలతో కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ విధి విధానాలతో చర్చిస్తారని, పార్టీ పెద్దలు కొన్ని సూచనలు, సలహాలు ఇస్తారని తెలిపారు.జూమ్ మీటింగు వచ్చిన కార్యకర్తలకు, నాయకులకు భోజన ఏర్పాట్లు చేయాలని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ కార్యక్రమం రెండు రోజులు జరుగుతుందన్నారు. 28 వ తారీకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు అన్న నందమూరి తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా అన్న ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేసి, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు.ఈ కార్యక్రమం రెండు రోజులు నియోజకవర్గ మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా పసుపుమయం కావాలని, జెండాలు, ఫ్లెక్సీలు,తోరణాలతో నిండిపోవాలన్నారు.ప్రతి నియోజకవర్గంలో నుండి ప్రజా సమస్యలు,పార్టీ సమస్యలపై తీర్మానాల రూపంలో నియోజకవర్గాల వారీగా రాష్ట్ర పార్టీకి అందజేయడం జరుగుతుందని, వాటిని జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు , రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ పరిశీలించి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు.కావున నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తప్పనిసరిగా క్లస్టర్ల వారీగా రెండు రోజులు జరిగే మహానాడు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.


## మంత్రి పొంగులేటి సొంత ఇలాఖా లో మత్స్యకారులకు అన్యాయం

### - శాఖ ఏడిని కలిసి వినతి పత్రం సమర్పించిన సంఘం బాధ్యులు

### - చేతులు ఎత్తిసిన శాఖ ఏడీ స్థాయి అధికారి



ఖమ్మం, నేటి శుభోదయ ::: గ్రామీణ ప్రాంతాల్లో తమకు ఉన్న చెరువులు, కుంటలు, వాగులను నమ్ముకుని జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా, కల్లూరు మండల పరిధిలోని గల పేరువంచ, ముగ్గు వెంకటాపురం మత్స్య



సొసైటీ పరిధిలో సుమారు 209 మంది సభ్యులు ఉన్నారు. మొత్తంగా పరిశీలన చేస్తే పేరువంచ, ముగ్గు వెంకటాపురం, నారాయణపురం, కొర్లగూడెం,ముత్తగూడెం, కొండ్రపాడు, తుమ్మలపల్లి పరిధిలో సుమారు 340 మంది సభ్యులు ఉన్నారు. ఈ పరిధిలో ఉన్న చెరువులను విడదీసి సభ్యులకు తీరని అన్యాయం చేస్తున్నారని మంగళవారం శాఖ ఏడీ కి సొసైటీ సభ్యులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడారు. గత అనేక సంవత్సరాలుగా తమ సొసైటీ పరిధిలో గల సభ్యులను విడదీసి స్వార్ధం ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తమకు అన్యాయం చేయడం తగదని అన్నారు. తక్షణమే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే స్పందించి తమకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని కోరుతున్నారు. లేని పక్షంలో తామంతా ఐక్యంగా ఆందోళన చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఏడి ని కలిసి వినతి పత్రం సమర్పించిన మత్స్య సొసైటీ సంఘం సభ్యులు సిహెచ్ వీరభద్రరావు, సి హెచ్ రామకృష్ణ, పి విశ్వనాథం, సి హెచ్ పుల్లారావు, ఎం నరసింహారావు, పి నాగరాజు, ఎం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## "వైసీపీ నాయకులను పరామర్శించిన వైసీపీ ఇన్చార్జ్ వడ్డీ రఘురాం నాయుడు"



తాడేపల్లిగూడెం మే 26 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ) తాడేపల్లిగూడెం వైసీపీ ఇన్చార్జ్ వడ్డీ రఘురామ నాయుడు అమెరికా పర్యటన ముగించుకొని నియోజకవర్గానికి వచ్చిన వెంటనే పలువురు వైసీపీ నాయకులను మంగళవారం పరామర్శించారు. పెంటపాడు మండలం కోరుమిల్లి గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకుడు వల్లూరు బ్రహ్మానందం ఇటువల కాలికి గాయం అవ్వడంతో ఆయన ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి పరామర్శించి ధైర్యం చెప్పారు. తదనంతరం రామచంద్రపురం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు చల్లా లింగమూర్తి కుమారుడుకు ఇటువల వివాహం జరిగింది. ఆ సమయంలో అందుబాటులో లేకపోవడం వల్ల ఈరోజు లింగమూర్తి గృహానికి వెళ్లి యోగక్షేమలు అడిగి కుమారుడికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అమెరికా పర్యటన ముగించుకుని వెంటనే కార్యకర్తలను నాయకుడు కలుసుకోవడం కార్యకర్తలకు ఆనంద ఉత్సాహం వెల్లి విరిసింది. ఆయన వెంట వైసీపీ నాయకులు గొర్రెల శ్రీనివాస్, కునుకు పుల్లయ్య, చల్లా కుమారస్వామి, వింజమూరు శ్రీనివాస్, తానేటి అజయ్, దేవరశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్‌సెట్‌లో 13వ ర్యాంక్ సాధించిన కల్లూరు విద్యార్థి ఆశిక్



పులిచెర్ల, మే 26,(నేటి శుభోదయ) :రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంగళవారం ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల చేశారు.
ఈ ఫలితాల్లో పులిచెర్ల మండలం కల్లూరుకు చెందిన ఆశిక్ మంచి ర్యాంక్ సాధించాడు.ఆశిక్ తల్లిదండ్రులు వజ్రాల రియాజ్, షాకీరా దంపతులు. అతను 150 మార్కులకు 104 మార్కులు తెచ్చుకుని రాష్ట్రంలో 13వ ర్యాంక్ సాధించాడు.ఈ విజయంతో కుటుంబంలో ఆనందం నెలకొంది. అతని తల్లి ఉపాధ్యాయురాలు. ఆశిక్‌ను బంధువులు, స్నేహితులు

## 'టిడిపి జిల్లా అధ్యక్షులు 'బొడ్డు' ఆధ్వర్యంలో జరుగుతున్న 'మినీ మహానాడు' ను జయప్రదం చేయండి

### - తెలుగుదేశం పార్టీ జిల్లా డాక్టర్స్ సెల్ కార్యదర్శి 'నిడమర్తి సతిరాజు'



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, రుడా చైర్మన్, రాజానగరం నియోజకవర్గం ఇంచార్జ్ బొడ్డు వెంకట రమణ చౌదరి ఆధ్వర్యంలో 27,28 తేదీల్లో భారీ ఎత్తున నిర్వహిస్తున్న 'మినీ మహానాడు' ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా డాక్టర్స్ సెల్ కార్యదర్శి, సీనియర్ నాయకుడు 'నిడమర్తి సతిరాజు' విజ్ఞప్తి చేశారు.. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 27, 28వ తేదీల్లో రాష్ట్రమంతటా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్న 'మినీ మహానాడు' కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలోని రాజానగరం నియోజకవర్గం రాజానగరం మండలలో క్లస్టర్ సెంటర్లలో ఘనంగా సమావేశాలు నిర్వహిసున్నారని పేర్కొన్నారు. క్లస్టర్ ఇంచార్జి మల్లవరపు సత్యానందం పర్యవేక్షణలో దివాన్ చేరువులో కార్యకర్తలు, నాయకులతో భారీ స్థాయిలో మినీ మహానాడు కార్యక్రమానికి బుధవారం ఏర్పాటు చేసినట్లు సత్తిరాజు తెలిపారు. అందరూ తప్పనిసరిగా హాజరై దిగ్విజయం చేయాలని . తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు అసలైన పండుగగా మహానాడుని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు నియోజకవర్గ స్థాయిలో ఎక్కడికక్కడ ఈ మినీ మహానాడు కార్యక్రమాలు భారీ స్థాయిలో నిర్వహించేందుకు సన్నాహాలు చేశారని వెల్లడించారు. దానిలో భాగంగానే దివాన్ చెరువు మహానాడు కార్యక్రమాన్ని భారీ స్థాయిలో విజయవంతం చేయాలని నీడమర్తి సత్తిరాజు విజ్ఞప్తి చేస్తున్నారు.




## రైతన్నలకు తానా చేయూత

### -గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.-గుడివాడ రైతులకు తానా ట్రెజరర్ కసుకుర్తి రాజా సౌజన్యంతో, ఎమ్మెల్యే రాము సహకారంతో రూ.25 లక్షల సాయం... పి-4 కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.





గుడివాడ మే 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ప్రవాసాంధ్రుల దాతృత్వానికి తానానే నిదర్శనం అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. వేలాది రైతులకు చేయూతనిస్తున్నా ప్రవాసాంధ్రుల ఎమ్మెల్యే కొనియాడారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం - తానా రైతు కోసం కార్యక్రమంలో భాగంగా, ట్రెజరర్ కసుకుర్తి రాజా సౌజన్యంతో, ఎమ్మెల్యే రాము సహకారంతో గుడివాడ నియోజకవర్గ రైతులకు స్ప్రేయర్లు, టార్పలిన్లు పంపిణీ కార్యక్రమం గుడివాడ మార్కెట్ యార్డ్ రంగంలో సోమవారం ఘనంగా జరిగింది. రూ.25 లక్షల వ్యయంతో సమకూర్చిన 700 టార్పలిన్లు, 100 చార్జింగ్ స్ప్రేయర్లను వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రైతులకు అందజేశారు. ముందుగా రైతులకు అందించే స్ప్రేయర్లు, టార్పలిన్లను రైతులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ దేశం మీద ప్రేమతో ప్రవాసాంధ్రులు గొప్ప కార్యక్రమాలు చేసే సంస్థ తానా అని కొనియాడారు. రైతు కుటుంబంలో పుట్టి వేలాది మంది రైతులకు సహాయం అందిస్తున్న రాజా గొప్ప వ్యక్తి అన్నారు. రైతన్నలకు మేలు చేసే కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని, రైతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. వరదల సమయంలో రైతులకు అండగా నిలిచామని, కాలువల అభివృద్ధి, డ్రైనేజీలలో సిల్ట్ తొలగింపు పనులు పెద్ద ఎత్తున చేసి రైతాంగ సుదీర్ఘ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. పనిచేసే ప్రభుత్వానికి, మనందరం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తానా మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి మాట్లాడుతూ రైతు కోసం తానా కాన్సెప్ట్, పి.4లో భాగంగా రైతులకు సహాయం చేయాలనే లక్ష్యంతో తానా తరపున రాజా, ఎమ్మెల్యే రాము ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 3 నియోజకవర్గాల్లో రూ.1.03 కోట్లతో సహాయ కార్యక్రమాలు చేశామని, ఎమ్మెల్యే రాము కృషి ఫలితంగా నేడు గుడివాడలో కార్యక్రమం చేసినట్లు చెప్పారు. ప్రతి రైతుకూ టార్పలిన్లు అవసరమని, ఖరీదైన స్ప్రేయర్లను కూడా ఉచితంగా ఇవ్వడం పట్ల రైతులు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీతో ఇచ్చేవి ఉచితంగా అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే రాముకు, దాతృత్వంతో అందిస్తున్న తానా రాజాకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడివాడ,గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,గుడివాడ టౌన్, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, పోలవరపు వెంకట్రావు,జనసేన పార్టీ గుడ్లవల్లేరు మండల అధ్యక్షులు తోట చిన్నారి, కళింగ కార్పొరేషన్ చైర్మన్ మజ్జాడ నాగరాజు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, డాక్టర్ గోర్జీ సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్రావు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, గుడివాడ నియోజకవర్గ టిడిపి నాయకులు వెనిగళ్ళ నాగేశ్వరరావు, వల్లభనేని రంగబాబు, వలురుపల్లి వెంకటేశ్వరరావు, పులవర్తి దేవిడ్, అంజిరెడ్డి, పెద్ది వీరభద్రరావు, మల్లిపెద్ది సుబ్రమణ్యం, తోట వెంకటేశ్వరరావు, బుర్ర నాగేశ్వరరావు, గొర్ల శ్రీలక్ష్మి, మాదాల సునీత, అమర్ బాబు, దేవేంద్రుడు, బొప్పన శివప్రసాద్, రాజు, వంశీకృష్ణ, తోకల క్రాంతి, పిల్ల సాల్మన్, తోట సాయి గంగరాజు, రెడ్డిఅప్పరావు, దరపురెడ్డి శేషు, పామర్తి సత్తిబాబు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.







## విజయవాడ ఎయిర్‌పోర్ట్‌లో ఎబోలా వైరస్ స్క్రీనింగ్ శిబిరం ప్రారంభం

### -రాష్ట్ర మెడికల్ బృందం ఆధ్వర్యంలో ఎబోలా వైరస్ స్క్రీనింగ్ :డాక్టర్ సృజన




గన్నవరం, మే 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో మంగళవారం ఎబోలా వైరస్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ప్రారంభించారు. సింగపూర్ నుంచి విజయవాడకు చేరుకున్న 185 మంది ప్రయాణికులకు, రాష్ట్ర మెడికల్ బృందం ప్రత్యేకంగా ఎబోలా వైరస్ పరీక్షలు నిర్వహించింది. ఈ సందర్భంగా డాక్టర్ సృజన మాట్లాడుతూ విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు ముందు జాగ్రత్త చర్యగా ఎబోలా స్క్రీనింగ్ చేస్తున్నామని, సింగపూర్ విమానంలో వచ్చిన 185 మందికి పరీక్షలు పూర్తి చేశామని వెల్లడించారు. ఎయిర్‌పోర్ట్‌లో అనుమానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తించేందుకు ప్రత్యేక వైద్య బృందాలను అందుబాటులో ఉంచామని తెలిపారు.



## శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకున్న ఎంపి బి.కె పార్థసారథి

విజయవాడ, మే 26 (నేటి శుభోదయ):- శ్రీ కనక దుర్గమ్మ వారి దర్శనానికి ఎంపి బి.కె పార్థసారథి మంగళవారం విచ్చేయగా ఆలయ అధికారులు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం వేద ఆశీర్వచనం చేయించి శ్రీ అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



విజయవాడ, మే 26 (నేటి శుభోదయ):- శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకునేందుకు ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్నేహితులతో కలిసి విచ్చేయగా వీరికి ఆలయ అధికారులు,అర్చకులు, ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించి, అనంతరం వేద ఆశీర్వచనం చేయించి, శ్రీ అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా సాగుతున్న “ఆపరేషన్ క్లీన్ స్వీప్”:

వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, మే 26 (నేటి శుభోదయ):- ప్రజల భాగస్వామ్యంతో “ఆపరేషన్ క్లీన్ స్వీప్” విజయవంతంగా జరుగుతుందని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం నగరంలోని సూర్యారావుపేట, గవర్నరపేట, భవానిపురం స్వాతి థియేటర్ సెంటర్, హెచ్‌బి కాలనీ ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. భవానిపురం స్వాతి థియేటర్ సమీపంలోని ఎంపీ దాస్ వీధిలో నిర్వహించిన “ఆపరేషన్ క్లీన్ స్వీప్” కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు నిర్వహిస్తున్న “ఆపరేషన్ క్లీన్ స్వీప్” కార్యక్రమం ప్రజల సహకారంతో విజయవంతంగా కొనసాగుతోందన్నారు. నగరంలోని 64 డివిజన్లలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు, టెర్రస్ గార్డెన్ గ్రూపులు చురుకుగా పాల్గొంటూ పారిశుధ్య కార్మికులకు చేయూతనందిస్తున్నారని తెలిపారు. కార్మికుల శ్రమను తగ్గిస్తూ నగర పరిశుభ్రత పెంపునకు తమ వంతు బాధ్యతగా సహకరిస్తున్న ప్రతి ఒక్కరిని అభినందించారు. అనంతరం హెచ్‌బి కాలనీలోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. అక్కడి పారిశుధ్య నిర్వహణ, తాగునీటి వసతులు, కూలర్లు, క్యూ లైన్ల వద్ద ఏర్పాటు చేసిన షెడ్లు తదితర సౌకర్యాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. నోడల్ అధికారులు ప్రతిరోజూ అన్న క్యాంటీన్లను పరిశీలిస్తూ ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు సమర్థవంతంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్, నగరాభివృద్ధి, బక్రీద్ ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జి లక్ష్మీశ



విజయవాడ, మే 26 (నేటి శుభోదయ):- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి. లక్ష్మీశ , విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తమ చాంబర్లో నగరాభివృద్ధి కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షన్ చర్యలు, ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం, రానున్న బక్రీద్ పండుగ ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగర సౌందర్యాన్ని మరింత పెంపొందించేందుకు, కాలుష్య నియంత్రణకు ప్రాధాన్యతనిస్తూ నగరంలోని ప్రధాన కూడళ్లలో ఆధునిక ఫౌంటెన్లు ఏర్పాటు చేయడం, వాటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అలాగే పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (ప్రా) విధానంలో రహదారులు, పార్కుల అభివృద్ధి, నిర్వహణ పనులను మరింత సమర్థవంతంగా చేపట్టే అంశాలపై చర్చించారు. స్వచ్ఛ సర్వేక్షన్-2026లో విజయవాడకు మెరుగైన ర్యాంకింగ్ సాధించేందుకు నగర పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, ప్రజల భాగస్వామ్యంపై వీఎంసి చేపడుతున్న చర్యలను సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “ఆపరేషన్ క్లీన్ స్వీప్” కార్యక్రమంలో భాగంగా నగరవ్యాప్తంగా అమలు చేస్తున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, వాటి పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నగరంలో బహిరంగ మలమూత్ర విసర్జన పూర్తిగా నివారించబడినప్పటికీ, ఆ పరిస్థితిని నిరంతరం కొనసాగించేందుకు ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా బహిరంగ మలమూత్ర విసర్జనకు అవకాశం ఎక్కువగా ఉన్న ప్రదేశాలను గుర్తించి, నివారణ చర్యల్లో భాగంగా అక్కడ అద్దాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. పండుగకు సంబంధించి కబేళాల నిర్వహణ, పారిశుధ్య చర్యలు, తాగునీటి సౌకర్యాలు, వ్యర్థాల సకాలంలో తొలగింపు వంటి అంశాలపై సమగ్ర ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. గోవధ నిషేధం, జంతు సంక్షేమ చట్టాలను పటిష్టంగా అమలుచేసేందుకు సమన్వయ శాఖల అధికారులు సమష్టిగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. అక్రమ రవాణా, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇన్‌చార్జ్ పి. సత్యకుమారి, పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. హరీష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఏపీఐఐసీ కాలనీవాసుల సమస్యపై సిఎస్ సాయి ప్రసాద్ తో ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న ఎంపీ చిన్ని, మంత్రి అనగానీ సత్య ప్రసాద్, ఎమ్మెల్యే గద్దె, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు



విజయవాడ, మే 26 (నేటి శుభోదయ):- విజయవాడలోని సిఎస్ క్యాంప్ కార్యాలయంలో ఏపీఐఐసీ కాలనీ వాసుల రిజిస్ట్రేషన్ సమస్యపై సి ఎస్ సాయి ప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, మంత్రి అనగాని సత్య ప్రసాద్, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ ఏపీఐఐసీ కాలనీ వాసుల సమస్య పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఏపీఐఐసీ కాలనీ లో ఆటోనగర్ కార్మికుల కోసం గతంలో నిర్మాణం చేసిన క్వార్టర్స్ కేవలం ప్లింత్ ఏరియా మాత్రమే రిజిస్ట్రేషన్ జరిగిందని ముందు వెనక ఉన్న స్థలాన్ని ఖాళీగానే వదిలేశారని ప్రభుత్వాలు మారిన ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా అలాగే విడిచి పెట్టారని తెలిపారు. ఏపీఐఐసీ కాలనీవాసులు చాలా కాలం నుండి చాలీచాలని నివాసాలతో ఇబ్బంది పడుతున్నారని ఈ రిజిస్ట్రేషన్ జరిగితే ఈడబ్ల్యూఎస్ కు ఎమ్ ఐ జి లకు న్యాయం జరుగుతుందని చిన్ని తెలిపారు. గత టిడిపి సమయంలోనే ఈ విషయంపై ఒక స్పష్టత వచ్చిందని గడచిన వైసిపి హయాంలో దీన్ని పూర్తిగా పక్కదారి పట్టించారని అన్నారు. మళ్లీ తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. సి ఎస్ సాయి ప్రసాద్ సానుకూలంగా స్పందించి రీ సర్వే చేయించాలని సర్వే ఆధారంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలని అంతా పూర్తయ్యాక త్వరలోనే ఈ విషయం క్యాబినెట్లో పెట్టాలి అని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లుగా ఎంపీ తెలియజేశారు. దశాబ్దాల కాలం నుంచి ఎదురుచూసిన సమస్య పట్ల కూటమి ప్రభుత్వం చూపిన చొరవ పై కాలనీవాసులు ఆనందోత్సహాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సి ఎస్ సాయి ప్రసాద్ ఎంపీ చిన్ని, మంత్రి అనగానీ సత్య ప్రసాద్, ఎమ్మెల్యే గద్దె, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కనెక్ట్ ఏపీ లాంటి ఎక్స్పో రాబోయే తరాలకు చాలా అవసరం

: ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, మే 26 (నేటి శుభోదయ):- విజయవాడ లబ్బీపేట లోని ఎస్ ఎస్ కన్వెన్షన్ లో కనెక్ట్ ఏపీ ఎక్స్పో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ బండారు కృష్ణ ఆధ్వర్యంలో కనెక్ట్ ఏపీ లాంటి ఒక గొప్ప కార్యక్రమాన్ని విజయవాడకు తీసుకురావడం శుభ పరిణామమని ఎంపీ చిన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కేబుల్ ఆపరేటర్లు, ఓటిపి, డిటిపి, ఇంటర్నెట్ డ్రోన్ తో పాటు పలు హార్డ్వేర్ సంస్థలన్నిటిని ఒకే చోట వేదికగా మలచడం గొప్ప అవకాశం గా చిన్ని అభివర్ణించారు. రాబోయే భవిష్యత్ తరాలన్నీ కొత్త కొత్త టెక్నాలజీస్ పైనే ఆధారపడి ఉందని ఎంపీ అన్నారు మన కేబుల్స్ అదేవిధంగా టెక్నాలజీస్ అన్ని అప్గ్రేడ్ అవుతున్న తరుణంలో వాటన్నిటినీ ఇక్కడ డిస్ప్లే చేయడం వాటి గురించి అనేక విషయాలు తెలుసుకోవడం మంచి అవకాశం అని పేర్కొన్నారు. ఇవాళ ఉన్న ఇంటర్నెట్ స్పీడ్ యుగంలో కొత్త టెక్నాలజీ ద్వారా కేబుల్ ఆపరేటర్స్ కూడా అప్గ్రేడ్ అవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇలాంటి ఎక్స్పో ద్వారా ప్రజలకు అవగాహన పెంపొందించడంతోపాటు అమరావతిలో భాగమైన విజయవాడ ప్రాంతంలో ఇలాంటి మరిన్ని ఎక్స్పోలు జరగడానికి అవకాశం ఉంది కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ టెక్నాలజీ తెలుసుకున్న ప్రతి ఒక్కరికి నూతన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉందని చిన్ని తెలిపారు ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన టీం అందరిని ఎంపి అభినందించారు. ఈ కార్యక్రమంలో కనెక్ట్ ఏపీ ఎక్స్పో కార్యక్రమ ప్రతినిధులు పాల్గొన్నారు

## జి.కొండూరులో 11 మందికి 6.07 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



విజయవాడ, మే 26 (నేటి శుభోదయ):- జి.కొండూరు మండలానికి చెందిన 11 మంది లబ్ధిదారులకు 6,07,453 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అందజేశారు. జి.కొండూరులోని కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు మంగళవారం చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని, ఆపదలో ఆదుకునే గొప్ప పథకమని ఎమ్మెల్యే వసంత పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు దరఖాస్తు చేసుకుంటే వెంటనే సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు వైద్యం భారం కాకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబుకు, వసంత కృష్ణప్రసాదు కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సాయంతో తమ కుటుంబాలకు అండగా నిలిచారని లబ్ధిదారులు భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కూటమి శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## గాజుల లీలమ్మ మృతి బాధాకరం

: ఎం పి వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా తనికెళ్ల వాస్తవ్యులు దివంగత మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ గాజుల కృష్ణమూర్తి సతీమణి లీలమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర, ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు, అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రంలు తీవ్ర సంతాపం తెలిపారు. లీలమ్మ తన భర్త కృష్ణమూర్తితో కలిసి తనికెళ్ల ప్రజలకు, సామాజిక అందించిన సేవలు మర్చి పోలేమని,ఆమె మృతి బాధాకరమన్నారు. శోకతప్త హృదయులైన లీలమ్మ కుమారులు రాజేష్, సురేష్,నరేష్, కూతురు నిర్మలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## సీతక్కా మా గోడు వినవక్కా- పని బారెడు, జీతం మూరెడు

- చాలీచాలని జీతాలు, గ్రామ దీపికల జీవితాలు - మండే ఎండల్లో కొనసాగుతున్న బ్రతుకు పోరు - భద్రత నిచ్చి భరోసా కల్పించాలంటూ నిరవధిక సమ్మె



తల్లాడ, నేటి శుభోదయ ::: ప్రభుత్వాలు మారుతున్న తమ బ్రతుకులు మారడం లేదని,ప్రతి ప్రభుత్వ పథకాన్ని క్షేత్రస్థాయిలో చేర్చే క్రమంలో వెట్టి చాకిరీ చేస్తున్న తమ బ్రతుకులు మాత్రం పని బారెడు జీతం మూరెడు అన్నచందంగా మారిన తమ జీవితాలకు భద్రత కల్పించి భరోసా ఇవ్వవా సీతక్కా అంటూ మండే ఎండల్లో గత ఐదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. అతి తక్కువ వేతనంతో పని చేస్తున్న గ్రామ దీపికల పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యపు వైఖరిని అవలంబిస్తుందని వేతనాలు పెంచకపోవడంతో పాటు శ్రమదోపిడికి గురిచేస్తున్నారని తమ శ్రమని దోసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలంటూ తల్లాడ వి.ఏ.ఓ సంఘం ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు సమీపంలో పంచాయతీ కాంప్లెక్స్ ఎదురుగా గత ఐదు రోజులుగా సమ్మె చేస్తూ విన్నుత రీతులలో తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాదిమంది గ్రామ దీపికలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐదు రోజుల నుంచి సమ్మె చేస్తున్న, ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ ఇవ్వలేకపోవటం,వారి శ్రమని గుర్తించకపోవడం,నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలను పెంచాలని,హెల్త్ పాలసీలు అమలు చేయాలని,సీనియారిటీ ప్రాతిపదిక మీద సీనియర్ గ్రామ దీపికలను సీసీలుగా గుర్తించాలని,హెచ్ఆర్సీ పాలసీని అమలు



చేయాలని,గౌరవ వేతనం కాకుండా వారికి కనీస వేతనం 20000 మంజూరు చేయాలని,గ్రామ దీపికలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామ దీపికల సమస్యలపై గలమెత్తిన సీతక్క నేడు క్యాబినెట్ మినిస్టర్ గా కొనసాగుతున్న,మండే ఎండల్లో గ్రామ దీపికలు సమ్మె చేస్తున్న స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. గ్రామ దీపికల యొక్క సమస్యలు పరిష్కరించేంత వరకు తమ న్యాయమైన డిమాండ్లను అమలు అయ్యేంతవరకు పోరాటం ఆగదని,ప్రభుత్వం స్పందించకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందుతులు అరెస్టు



ఖమ్మం, నేటి శుభోదయ ::: వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్టు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. మంగళవారం టేకులపల్లి వంతెన వద్ద ఎస్సై వి. రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీల్లో చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను అదుపులోకి తీసుకోని విచారించగా గత కొంతకాలం నుండి ఖమ్మంలో రెండు మోటార్ సైకిల్, రెండు ఆటోలు దొంగిలించినట్లు తెలిపారు. వీటి విలువ సుమారుగా 3,30,000 ఉంటుందని తెలిపారు. ఖమ్మం బైపాస్ రోడ్ లో సిపిఐ ఆఫీస్ వద్ద ఒక మోటార్ సైకిల్ ను రెండవది ఖమ్మం బాలాజీ నగర్ లో లిటిల్ స్టార్ హాస్పిటల్ వద్ద ఒక ఆటోను, మూడోది ఖమ్మం బ్రాహ్మణ బజార్లో ఒక ఇంటి ముందు ఉన్న పల్సర్ మోటార్ సైకిల్ ను, మరియు ఖమ్మం నెహ్రూ నగర్ లో ఎం ఎన్ఆర్ హాస్పిటల్ ముందు ఆగి ఉన్న ఒక ఆటోను దొంగిలించినావని నేరాన్ని అంగీకరించారని పేర్కొన్నారు. నిందితులు ఖమ్మం పెద్ద తండాకు చెందిన ఆటో డ్రైవర్లైన సునావత్ సాయికుమార్, బానోత్ సాయికుమార్, వియం బంజరకు చెందిన రేపల్లి శ్రీను అలియాస్ రాజు ఇతని పై గతంలో కూడా ఖమ్మం ఒకటవ టౌన్ పరిధిలో రెండు దొంగతనాలు చేశాడని తెలిసిందన్నారు. రెండు ఆటోలు, రెండు మోటార్ సైకిల్ ను స్వాధీనపరచుకొని వారిని అరెస్టు చేసి కోర్టు నందు హాజరు పరిచినట్లు తెలిపారు.

## ‘వికాస్ ఫార్మసీ కళాశాల’ చైర్మన్ తన్నీరు చిన సుబ్బారావు మృతి

- రాష్ట్ర వ్యాప్తంగా సంతాపాన్ని వ్యక్తం చేసిన ఫార్మసీ రంగ ప్రముఖులు.. కాలేజీ యజమానులు..!!





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);వికాస్ ఫార్మసీ కళాశాల చైర్మన్ తన్నీరు చిన సుబ్బారావు మంగళవారం ఉదయం పరమపదించారు. వీరి వయస్సు 84 సంవత్సరాలు. వీరు కళాశాల ప్రారంభం నుండి కళాశాల అభివృద్ధి కి అనేక విధాలుగా సేవలందించారు. వీరు గతంలో రిక్షా యాజమానుల సంఘానికి పలుసార్లు అధ్యక్ష కార్యదర్శి గా, రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ గా రెండు సార్లు సేవలందించారు. స్వర్గీయ సుబ్బారావుకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె గలరు. పెద్ద కుమారుడు డా.టీ వీ నారాయణ కళాశాల డైరెక్టర్, సత్య శ్రీనివాస్ రిటైర్డ్ బిఎస్ ఎన్ ఎల్ ఆఫీసర్, నగేష్ కుమార్, జ్యుడిషియల్ డిపార్ట్మెంట్, కుమార్తె పద్మావతి. వీరి పార్థివ దేహం కళాశాల లో ఉంచారు. రేపు ఉదయం రాజమండ్రి ఇన్నీస్ పేట కైలాస భూమిలో అంత్యక్రియలు జరుపుతారు. కాగా వారి ఆత్మకు భగవంతుడు శాంతి సీఎం చేకూర్చాలని వికాస్ కళాశాల అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు, వివిధ కళాశాలలకు చెందిన ప్రతినిధులు, స్థానికులు కోరుతున్నారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో సినీ నిర్మాతలు భేటీ..!!



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో మంగళవారం రాత్రి రాజమహేంద్రవరంలో పలువురు తెలుగు సినీ నిర్మాతలు భేటీ అయ్యారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి, సంబంధిత విషయాలపై చర్చించారు. ఈ సమావేశంలో నిర్మాతలు వై. రవిశంకర్, సూర్యదేవర నాగవంశీ, సాహు గారపాటి, కిలారు వెంకట సతీష్, చెరుకూరి సుధాకర్ పాల్గొన్నారు. వీరి మధ్య పలు కీలకమైన ప్రత్యేక చర్యలు జరిగినట్లు తెలుస్తోంది.



# ఈ నెల 27, 28 తెలుగుదేశం పార్టీ మహానాడు

## ప్రజా సంక్షేమం, అభివృద్ధి, మహిళా శక్తికి దిశానిర్దేశం: ఎమ్మెల్యే బొండా ఉమా

విజయవాడ, మే 26 (నేటి శుభోదయ):- అజిత్ సింగ్ నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో "మహానాడు" కార్యక్రమాన్ని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సారథ్యంలో ఈ నెల 27, 28 తేదీలలో సెంట్రల్ లోని 11 క్లస్టర్లలో ఘనంగా నిర్వహించనున్న సందర్భంగా మీడియా సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో బొండా ఉమా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 44 ఏళ్ల చరిత్రలో మహానాడు ఒక చారిత్రాత్మక వేదికగా, ప్రజల ఆశయాలకు ప్రతిబింబంగా కొనసాగుతూ వస్తోందన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు కాలం నుంచే మహానాడు ద్వారా ప్రజా సమస్యలపై చర్చించి యువత, మహిళలు, రైతులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, అన్ని వర్గాల సంక్షేమం కోసం కీలక తీర్మానాలు చేస్తూ వస్తోందన్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన నిలబడి పోరాడటం తెలుగుదేశం పార్టీకి ఆనవాయితీగా కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈసారి రాష్ట్ర, దేశ పరిస్థితులు, ఇంధన పొదుపు చర్యలను దృష్టిలో పెట్టుకుని మహానాడును "డిజిటల్ మహానాడు"గా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి కార్యకర్తకు, ప్రతి కుటుంబానికి మహానాడు చేరేలా టెక్నాలజీ వినియోగంతో సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానల్స్, డిజిటల్ ప్లాట్‌ఫార్మ్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్ స్థాయిలో మహానాడు నిర్వహించడం రాజకీయ చరిత్రలోనే ఒక వినూత్న కార్యక్రమమని అన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో 11 క్లస్టర్ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో ప్రత్యేక కేంద్రాల్లో మహానాడు కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ప్రతి క్లస్టర్‌లో పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొంటున్నారని, పార్టీ రాష్ట్ర నాయకత్వం, టెక్నికల్ టీమ్స్ ప్రత్యేక పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉమా వెల్లడించారు. ప్రతి కేంద్రంలో భారీ స్క్రీన్లు, జూమ్ కనెక్టివిటీ, ప్రత్యక్ష ప్రసార సదుపాయాలు ఏర్పాటు చేసి కార్యకర్తలకు మహానాడు ప్రత్యక్ష అనుభూతి కలిగించేలా చర్యలు తీసుకున్నామని ఉమా తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత 23 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకెళ్తోందని, పింఛన్లను రూ.4000కు పెంచడం, "తల్లికి వందనం" పథకం ద్వారా ప్రతి పిల్లవాడికి ఆర్థిక సహాయం అందించడం, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికే అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఈసారి మహానాడులో "మహిళా శక్తి" ప్రధాన థీమ్‌గా ఉండబోతోందన్నారు. రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రూ.10 లక్షల రుణాలు అందించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని, చిల్లర వ్యాపారాలు, టైలరింగ్, బ్యూటీ పార్లర్లు, చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే మహిళలకు పూర్తి స్థాయి ఆర్థిక సహాయం, శిక్షణ, బ్యాంకు సపోర్ట్ కల్పించనున్నామని, ప్రతి ఇంటి నుంచి ఒక మహిళ ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ద్వారా వేలాది టీచర్ పోస్టుల భర్తీ, గ్రూప్-1 నోటిఫికేషన్లు, ఎస్సై, కానిస్టేబుల్ పోస్టుల భర్తీ వంటి కార్యక్రమాల ద్వారా చదువుకున్న యువతకు అవకాశాలు కల్పించామని, చదువు మధ్యలో ఆపిన యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహించి, వారికి శిక్షణతో పాటు బ్యాంకు రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ప్రతి నియోజకవర్గంలో మీవీజు పార్కుల ఏర్పాటు చేపడుతున్నామని, రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మీవీజు పార్కులు ఏర్పాటు చేసి ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. విజయవాడ సెంట్రల్ లోని వాంబే కాలనీలో కూడా మీవీజు పార్క్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. గతంలో గంజాయి, డ్రగ్స్ సమస్యతో బాధపడిన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఆధునిక టెక్నాలజీ, డ్రగ్ టెస్టింగ్ కిట్ల ద్వారా డ్రగ్స్ వినియోగాన్ని నియంత్రించేందుకు పోలీస్ శాఖకు ప్రత్యేక అధికారాలు, పరికరాలు అందించామని చెప్పారు. యువత భవిష్యత్తును కాపాడేందుకు డ్రగ్స్‌పై రాజీ లేని పోరాటం కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. నేటి నుంచి రెండు రోజుల పాటు జరిగే మహానాడులో రైతులు, మహిళలు, యువత, బీసీ, ఎస్సీ, మైనార్టీలు, మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక తీర్మానాలు ప్రవేశపెట్టబడతాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి, మహిళా సాధికారత, పారిశ్రామికాభివృద్ధి, శాంతిభద్రతలు వంటి అంశాలపై సమగ్ర చర్చలు జరుగుతాయని ఉమా పేర్కొన్నారు. సెంట్రల్ లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మీడియా మిత్రులు అందరూ భారీ ఎత్తున పాల్గొని మహానాడును



విజయవంతం చేయాలని కోరారు. ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ మహానాడు రాష్ట్ర భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలవబోతోందన్నారు. మహానాడు వేడుకలు జరుగు వేదికలు 57, 58 డివిజన్ లు, అజిత్ సింగ్ నగర్ షాదీ ఖానాలో 62,63 డివిజన్లో పాయికాపురం రవీంద్ర ఫంక్షన్ హాల్ లో. 59,64 డివిజన్లు సింగ్ నగర్ గుజ్జల సరళ దేవి ఫంక్షన్ హాల్ +తీశీబఅం టశ్రీశీశీతీ లో, 60,61 డివిజన్ లు వాంబే కాలనీ ఐ దీూజఖ కళ్యాణ మండపంలో, 28,30 డివిజన్ లు సింగ్ నగర్ గుజ్జల సరళ దేవి ఫంక్షన్ హాల్ 1గా ఖీశ్రీశీశీతీ లో. 27,36 డివిజన్ లు హనుమాన్ పేట ఆలపాటి రామారావు కళ్యాణమండపంలో జరుగుతాయని ఉమా తెలిపారు. 31,32 అయోధ్య నగర్ గోకరాజు గంగరాజు క్షత్రియ భవన్ నందు...25, 33 డివిజన్ లు సత్యనారాయణపురం +గా రోడ్డులోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం నందు...23,24 డివిజన్ లు సూర్యారావుపేట ×ు పాలస్ నందు..1,26 డివిజన్ లు గుణదల అమరావతి గ్రాండ్ అపార్ట్మెంట్ హాల్ నందు... 29వ డివిజన్ మధురానగర్ ఎవీజ కమ్యూనిటీ హాల్ నందు అంగరంగ వైభవంగా నిర్వహించబడుతున్నాయని తెలియజేశారు...ఈ సమావేశంలో

:- సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గాని గౌసియా, పైడి శ్రీను, లబ్బా వైకుంఠం, గొర్తి చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు...

# రేషన్ బియ్యం మాఫియాపై ఉక్కుపాదం

**- ఎన్టీఆర్ జిల్లాలో పునరావృత నేరస్తులపై ఉక్కుపాదం మోపిన సివిల్ సరఫరాల శాఖ**

**- పునరావృతంగా కేసుల్లో చిక్కుకున్న కీలక వ్యక్తులు వీరే పెద్దిరెడ్డి రామచంద్రయ్య, కృష్ణ శివ దీపు మాదిరాజు, సీహెచ్ రామ కనకాచారి, కాజా సత్యనారాయణ, గొట్టం రమేష్, వణుకూరు వెంకట శివ ప్రసాద్**

**- తర్వాత నమోదైన కీలక కేసులు, కొండా దేవరాజు, ఉయ్యాల శ్రీనివాసరావు, దేరంగుల గోపి - సమాచార హక్కు చట్టం-2005 కింద జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం అందించిన వివరాల ప్రకారం**

**- 78 మంది చౌక ధరల దుకాణాల డీలర్లపై 6-ఏ కేసులు నమోదు**

**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ( సిఎస్) ఎస్. ఇల్లక్కియా ఐఏఎస్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం బ్లాక్ మార్కెట్ మాఫియాపై ప్రత్యేక దృష్టి - పోలీసులకు ప్రత్యేక నివేదిక**

**- పేదల బియ్యంపై దందా, ప్రభుత్వానికి భారీ నష్టం - బ్లాక్ మార్కెట్ మాఫియాపై నిర్బంధ చట్టం అమలుకు రంగం సిద్ధం**

అమరావతి , నేటి శుభోదయ :: ఎన్టీఆర్ జిల్లాలో పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యాన్ని అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న మాఫియాపై సివిల్ సరఫరాల శాఖ ఉక్కుపాదం మోపుతోంది. 2023 నుంచి 2025 వరకు జిల్లాలో మొత్తం 78 మంది చౌక ధరల దుకాణాల డీలర్లపై 6-ఏ కేసులు నమోదు చేసినట్లు అధికారిక పత్రాలు వెల్లడించాయి. సమాచార హక్కు చట్టం-2005 కింద జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం అందించిన వివరాల ప్రకారం... రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలు, నల్లబజారు విక్రయాలు, ఇతర రాష్ట్రాలకు తరలింపు, నకిలీ లావాదేవీలు వంటి ఆరోపణలపై విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. విజయవాడ అర్బన్, విజయవాడ రూరల్, విస్సన్నపేట, జగ్గయ్యపేట, నందిగామ, ఇబ్రహీంపట్నం, గంపలగూడెం, తిరువూరు, మైలవరం, కంచికచర్ల తదితర ప్రాంతాలకు చెందిన డీలర్లు, మధ్యవర్తులు, రవాణాదారులు ఈ కేసుల్లో చిక్కుకున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి.

- కలెక్టర్ ఆదేశాలతో కఠిన చర్యలు

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ( సిఎస్) ఎస్. ఇల్లక్కియా ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం బ్లాక్ మార్కెట్ మాఫియాపై ప్రత్యేక దృష్టి పెట్టింది. జిల్లా సివిల్ సరఫరాల అధికారి నుంచి పోలీసు కమిషనర్‌కు పంపిన నివేదికలో పునరావృతంగా రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులను "అలవాటైన నేరస్తులు"గా గుర్తించి, వారి మీద నిర్బంధ చట్టం అమలు చేయాలని సిఫారసు చేశారు. అధికారుల నివేదికల ప్రకారం... పలువురు వ్యక్తులపై వరుస కేసులు నమోదవుతున్నప్పటికీ అక్రమ దందా ఆగడం లేదని గుర్తించారు. కొందరి వద్ద వందల క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు రికార్డుల్లో నమోదైంది.

- పునరావృతంగా కేసుల్లో చిక్కుకున్న కీలక వ్యక్తులు వీరే- పెద్దిరెడ్డి రామచంద్రయ్య

రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసుల్లో పెద్దిరెడ్డి రామచంద్రయ్యపై వరుస కేసులు నమోదయ్యాయి. త్వరలో ఇతని మీద పీడీ యాక్ట్ అమలుపరిచే ఆలోచనలో అధికారులు ఉన్నారు. రాష్ట్రంలోనే రేషన్ బియ్యం అక్రమ రవాణా చేయడంలో ఇతను టాప్ ప్లేస్ లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇతని మీద ఎప్పుడైనా చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

- నమోదైన కేసులు

కేసు సంఖ్య 53/2023 -- 25 క్వింటాళ్లు స్వాధీనం, కేసు సంఖ్య 126/2023 -- 32 క్వింటాళ్లు స్వాధీనం, కేసు సంఖ్య 130/2023 -- 121 క్వింటాళ్లు స్వాధీనం, కేసు సంఖ్య 61/2024 -- 328.50 క్వింటాళ్లు స్వాధీనం

- నమోదైన నేర సమాచారం సంఖ్యలు

207/2023 -- ఎ. కొండూరు పోలీసు స్టేషన్, 207/2023 -- రెడ్డిగూడెం పోలీసు స్టేషన్, 832/2023 -- ప్రత్యేక దర్యాప్తు విభాగం, 96/2024 -- రెడ్డిగూడెం పోలీసు స్టేషన్

- కృష్ణ శివ దీపు మాదిరాజు

ఈయనపై భారీ స్థాయిలో రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసులు నమోదయ్యాయి.

- నమోదైన కేసులు

25/2024 -- 95 క్వింటాళ్లు, 40/2024 -- 270 క్వింటాళ్లు, 56/2024 -- 300 క్వింటాళ్లు, 61/2024 -- 328.50 క్వింటాళ్లు, 151/2024 -- 341.70 క్వింటాళ్లు

- నేర సమాచారం సంఖ్యలు

77/2024 -- విస్సన్నపేట, 190/2024 -- పటమట, 131/2024 -- కృష్ణలంక, 96/2024 -- రెడ్డిగూడెం, 212/2024 -- విస్సన్నపేట

- సీహెచ్ రామ కనకాచారి

నమోదైన కేసులు 26/2023 -- 49 క్వింటాళ్లు, 31/2023 -- 195 క్వింటాళ్లు, 34/2023 -- 150 క్వింటాళ్లు, 125/2023 -- 20 క్వింటాళ్లు, 148/2023 -- 20 క్వింటాళ్లు

- నేర సమాచారం సంఖ్యలు

147/2023 -- గంపలగూడెం, 187/2023 -- తిరువూరు, 411/2023 -- తిరువూరు

- కాజా సత్యనారాయణ

ఈయనపై అనేక సంవత్సరాలుగా వరుస కేసులు నమోదైనట్లు రికార్డులు చెబుతున్నాయి. ప్రస్తుతం ఈయన పీడి యాక్టు మీద అరెస్టయి జైలు జీవితం గడుపుతున్నారు.

- నమోదైన కేసులు 16/2022 -- 103.50 క్వింటాళ్లు, 170/2022 -- 330 క్వింటాళ్లు, 171/2022 -- 30 క్వింటాళ్లు, 24/2023 -- 17 క్వింటాళ్లు, 47/2023 -- 26 క్వింటాళ్లు,100/2023 -- 51.50 క్వింటాళ్లు, 54/2024 -- 82 క్వింటాళ్లు, 76/2024 -- 85 క్వింటాళు, 110/2024 -- 85 క్వింటాళ్లు, 111/2024 -- 230 క్వింటాళ్లు

- నమోదైన నేర సమాచారం సంఖ్యలు

260/2022 -- కంచికచర్ల, 226/2023 -- కంచికచర్ల, 191/2024 -- గంపలగూడెం, 638/2024 -- పటమట

- గొట్టం రమేష్ ప్రస్తుతం ఈయన పీడి యాక్టు మీద అరెస్టయి జైలు జీవితం గడుపుతున్నారు.

- నమోదైన కేసులు

46/2024 -- 157.90 క్వింటాళ్లు, 104/2024 -- 348.70 క్వింటాళ్లు, 181/2024 -- 268.90 క్వింటాళ్లు.

- నేర సమాచారం సంఖ్యలు

207/2024 -- పటమట, 605/2024 -- పటమట

- వణుకూరు వెంకట శివ ప్రసాద్

- నమోదైన కేసులు

55/2024 -- 2.40 క్వింటాళ్లు, 134/2024 -- 30 క్వింటాళ్లు, 168/2024 -- 16.50 క్వింటాళ్లు

- నేర సమాచారం సంఖ్యలు

219/2024 -- పటమట, 739/2024 -- పటమట, 828/2024 -- పటమట

- తర్వాత నమోదైన కీలక కేసులు

- కొండా దేవరాజు

- నమోదైన కేసులు

21/2023 -- 35 క్వింటాళ్లు, 18/2024 -- 20 క్వింటాళ్లు, 40/2025 -- 37 క్వింటాళ్లు, 71/2025 -- 42.50 క్వింటాళ్లు

- నమోదైన నేర సమాచారం సంఖ్యలు

244/2023 -- ప్రత్యేక దర్యాప్తు విభాగం, 229/2025 -- ప్రత్యేక దర్యాప్తు విభాగం, 349/2025 -- ప్రత్యేక దర్యాప్తు విభాగం

- ఉయ్యాల శ్రీనివాసరావు

- నమోదైన కేసులు

181/2022 -- 150 క్వింటాళ్లు, 1/2023 -- 240.20 క్వింటాళ్లు, 16/2024 -- 42.50 క్వింటాళ్లు

- నమోదైన నేర సమాచారం సంఖ్యలు

936/2022 -- ప్రత్యేక దర్యాప్తు విభాగం, 16/2023 -- ప్రత్యేక దర్యాప్తు విభాగం, 349/2025 -- ప్రత్యేక దర్యాప్తు విభాగం

- దేరంగుల గోపి

- నమోదైన కేసులు

161/2021 -- 7.50 క్వింటాళ్లు, 311/2021 -- 8 క్వింటాళ్లు, 116/2023 -- 20 క్వింటాళ్లు, 118/2024 -- 12.60 క్వింటాళ్లు, 31/2025 -- 14 క్వింటాళ్లు

- నమోదైన నేర సమాచారం సంఖ్యలు

416/2021 -- ప్రత్యేక దర్యాప్తు విభాగం, 141/2021 -- ప్రత్యేక దర్యాప్తు విభాగం, 813/2023 -- ప్రత్యేక దర్యాప్తు విభాగం, 166/2025 -- ప్రత్యేక దర్యాప్తు విభాగం

- ఏ చట్టాల కింద కేసులు నమోదు.. అధికారిక పత్రాల ప్రకారం ఈ కేసులు ప్రధానంగా క్రింది చట్టాల కింద నమోదు అయ్యాయి:

- ముఖ్య చట్టాలు అత్యావసర వస్తువుల చట్టం -- 1955, నల్లబజారు నిరోధక మరియు అత్యావసర వస్తువుల సరఫరా పరిరక్షణ చట్టం -- 1980, 6-ఏ కేసులు, అవసరమైతే నిర్బంధ చట్టం అమలు

- పోలీసులకు ప్రత్యేక నివేదిక

సివిల్ సరఫరాల శాఖ నుంచి పోలీసు శాఖకు పంపిన నివేదికలో రేషన్ బియ్యం అక్రమ రవాణాలో పాల్గొంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటికే అనేక కేసుల్లో మధ్యవర్తిత్వ పత్రాలు, స్వాధీనం నివేదికలు, రవాణా ఆధారాలు సేకరించినట్లు సమాచారం.

- పేదల బియ్యంపై దందా ప్రభుత్వానికి భారీ నష్టం

రేషన్ బియ్యం అక్రమ రవాణా కారణంగా నిజమైన లబ్ధిదారులకు తీవ్ర నష్టం జరుగుతోందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేదలకు అందాల్సిన ధాన్యం బ్లాక్ మార్కెట్‌కు మళ్లిపోవడం వల్ల ప్రభుత్వ లక్ష్యాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.

- అధికారుల హెచ్చరిక

"పేదల బియ్యంపై దందా చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. అక్రమ రవాణా, నిల్వలు, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవు" అని సివిల్ సరఫరాల శాఖ ఉన్నతాధికారులు హెచ్చరించినట్లు సమాచారం.

## మానవత్వాన్ని మరిచిపోతున్న నేటి తరం

ఖమ్మం, నేటి శుభోదయ ::: మానవత్వం మంట కలిసి పోతుంది. అమానుషత్వం విశ్రు ంకలత్వం ఎక్కువైపోతుంది సభ్య సమాజం తలదించుకునేలాగా ఇటీవల గంజాయి మత్తులో నాకు జన్మనిచ్చిన తల్లి పైనే అత్యాచారం చేయటం అత్యంత అమానుష చర్యగా చెప్పవచ్చు. గంజాయి మత్తులో నా కుమారుడు ఇష్టానుసారంగా ప్రవర్తించడమే కాకుండా బెదిరించటం చంపటం దానికి సైతం వెనకాడనని లైంగిక పాల్పడతానని బెదిరించడం ఏమైనా చర్య. ఇటువంటి వారిని కఠినంగా శిక్షించడమే గాక అవసరమైతే చంపేయాలని గ్రామస్తులు నుండి. ఎక్కువవుతున్నాయి. గతంలో కూడా ఒక గ్రామంలో కుమారుడు తల్లి చేసిన సంఘటన కూడా ఎదురయింది. భవిష్యత్తులో ఇటువంటి అమానుష చర్యలు జరగకుండా ఇటువంటి వారిని సరైన శిక్ష ఎన్కౌంటర్ అయిన అని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు వావివర్సలు మర్చిపోయి అన్నా చెల్లెలు సైతం పెళ్లిళ్లు చేసుకున్న సంఘటన ఇటీవల కాలంలో వెలుగులోకి వస్తున్నాయి. తల్లిదండ్రులకు భయపడి పారిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. రాను రాను అనైతిక సంబంధాలు వావివర్సలు లేకుండా జరిగే ప్రమాదం ఉందని తెలుస్తుంది.. ఇటువంటి వాటిని కఠినంగా శిక్షిస్తేనే మార్పు రాగలదు. ఇవే కాకుండా కొందరు అనేతికి సంబంధాలు పెట్టుకుని భార్యను ఘోరాతి ఘోరంగా హత్య చేసిన సంఘటన ఒక గ్రామంలో వెలుగులోకి వచ్చింది. ఆస్తి కోసం దాయాదులపూరులో సొంత అన్నదమ్ములను హత మార్చుకుంటున్న సంఘటనలు. కోకొల్లలు. ఇటీవల కాలంలో తమ సెక్యూరిటీ కోసం తల్లిదండ్రులు ఆస్తులు తమ వద్ద పెట్టుకుంటే కుమారులు కోడళ్ళు విచక్షణ రాహిత్యంగా కొట్టడమే కాకుండా కొందరైతే వాళ్ళ ఆస్తులు లాక్కొని రోడ్లపై వదిలేసిన సంఘటన లు అనేకం. కొందరు సొంత ఊర్లో ఉండకుండా వేరే ఊర్లో ఉంటూ నడప తడప తమ పొలాలను చూసుకునేందుకే వచ్చేసరికి పక్కన ఉన్న సోదరులు బంధువులు ఆక్రమించుకొని దాడి చేసిన హత్యలు చేసిన సంఘటన కూడా ఎక్కువ అవుతున్నాయి. వ్యవసాయ భూములు కమర్షియల్ భూములు విలువలు పెరిగే సరికి ఆక్రమణలు బెదిరింపులు పాల్పడి కొందరు ఆక్రమించుకోవడం జరుగుతుంది గతంలో విదేశాల్లో ఉంటూ ఇక్కడ భూములు కొనుగోలు చేసి వేరే చోట ఉండటంతో ఎన్నారై వాళ్ళ భూములను కొందరు ఆక్రమించుకుంటే అందరూ ఏకమై ధర్నాకు దిగి తమ భూముల పరిరక్షించాలని నిర్ణయించుకోవడంతో కొందరు పెద్దలు సామర్థ్య పూర్వకంగా హామీలు ఇవ్వడంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకోవడం జరిగింది. కొందరు అదే పనిగా గ్రూపులుగా ఏర్పడి ఖాళీ స్థలాలు ఎక్కడ ఉన్నాయో ఒకసారి ఇటువంటివారు అండదండలు ఉన్నాయా లేవా సామాన్యుల మధ్యతర గతి కుటుంబం వ్యక్తుల ఆరా తీసి ఆక్రమణకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. కొందరు తప్పుడు డాక్యుమెంట్స్ చూపించి యజమానులకి బెదిరింపులు పాల్పడుతున్నారు. మరి కొందరు ప్రభుత్వం కేటాయించిన ఒకరిద్దరికి అమ్మిన సంఘటనలు ఉన్నాయి. స్థలం కట్టుకోకుండా ఖాళీగా ఉన్న వ్యక్తుల భూములను ఆక్రమించుకున్న సంఘటన కూడా ఉన్నాయి.

## గాజుల లీలమ్మ మృతి బాధాకరం

: ఎం పి వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా తనికెళ్ల వాస్తవ్యులు దివంగత మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ గాజుల కృష్ణమూర్తి సతీమణి లీలమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర, ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు, అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రంలు తీవ్ర సంతాపం తెలిపారు. లీలమ్మ తన భర్త కృష్ణమూర్తితో కలిసి తనికెళ్ల ప్రజలకు, సామాజిక అందించిన సేవలు మర్చి పోలేమని,ఆమె మృతి బాధాకరమన్నారు. శోకతప్త హృదయులైన లీలమ్మ కుమారులు రాజేష్, సురేష్,నరేష్, కూతురు నిర్మలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## గాజుల లీలమ్మ మృతి బాధాకరం

: ఎం పి వద్దిరాజు రవిచంద్ర




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా తనికెళ్ల వాస్తవ్యులు దివంగత మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ గాజుల కృష్ణమూర్తి సతీమణి లీలమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర, ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు, అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రంలు తీవ్ర సంతాపం తెలిపారు. లీలమ్మ తన భర్త కృష్ణమూర్తితో కలిసి తనికెళ్ల ప్రజలకు, సామాజిక అందించిన సేవలు మర్చి పోలేమని,ఆమె మృతి బాధాకరమన్నారు. శోకతప్త హృదయులైన లీలమ్మ కుమారులు రాజేష్, సురేష్,నరేష్, కూతురు నిర్మలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.


## సీతక్కా మా గోడు వినవక్కా



తల్లాడ, నేటి శుభోదయ ::: ప్రభుత్వాలు మారుతున్న తమ బ్రతుకులు మారడం లేదని,ప్రతి ప్రభుత్వ పథకాన్ని క్షేత్రస్థాయిలో చేర్చే క్రమంలో వెట్టి చాకిరీ చేస్తున్న తమ బ్రతుకులు మాత్రం పని బారెడు జీతం మూరెడు అన్నచందంగా మారిన తమ జీవితాలకు భద్రత కల్పించి భరోసా ఇవ్వవా సీతక్కా అంటూ మండే ఎండల్లో గత ఐదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. అతి తక్కువ వేతనంతో పని చేస్తున్న గ్రామ దీపికల పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యపు వైఖరిని అవలంబిస్తుందని వేతనాలు పెంచకపోవడంతో పాటు శ్రమదోపిడికి గురిచేస్తున్నారని తమ శ్రమని దోసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలంటూ తల్లాడ వి.ఏ.ఓ సంఘం ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు సమీపంలో పంచాయతీ కాంప్లెక్స్ ఎదురుగా గత ఐదు రోజులుగా సమ్మె చేస్తూ విన్నుత రీతులలో తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాదిమంది గ్రామ దీపికలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐదు రోజుల నుంచి సమ్మె చేస్తున్న, ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ ఇవ్వలేకపోవటం,వారి శ్రమని గుర్తించకపోవడం,నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలను పెంచాలని,హెల్త్ పాలసీలు అమలు చేయాలని,సీనియారిటీ ప్రాతిపదిక మీద సీనియర్ గ్రామ దీపికలను సీసీలుగా గుర్తించాలని,హెచ్ఆర్పీ పాలసీని అమలు చేయాలని,గౌరవ వేతనం కాకుండా వారికి కనీస వేతనం 20000 మంజూరు చేయాలని,గ్రామ దీపికలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామ దీపికల సమస్యలపై గలమెత్తిన సీతక్క నేడు క్యాబినెట్ మినిస్టర్ గా కొనసాగుతున్న,మండే ఎండల్లో గ్రామ దీపికలు సమ్మె చేస్తున్న స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. గ్రామ దీపికల యొక్క సమస్యలు పరిష్కరించేంత వరకు తమ న్యాయమైన డిమాండ్లను అమలు అయ్యేంతవరకు పోరాటం ఆగదని,ప్రభుత్వం స్పందించకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఏజెన్సీ లో రెచ్చిపోతున్న తెల్లారాయి మాఫియా...

- చింతూరు మండలంలో పలు చోట్ల అక్రమ తెల్లారాయి క్వారీలు...నిద్రవస్తలో సంబంధిత శాఖ అధికారులు....
- కోట్లలో నిర్వహిస్తున్న అక్రమ దందా...
- మండలంలో పలు చోట్ల విచ్చలవిడిగా అక్రమ తెల్లరాయి క్వారీలు (తవ్వకాలు)...
- గూడూరు గ్రామంలో రిజర్వ్ ఫారెస్ట్ భూమిలో యధేచ్ఛగా అక్రమ తెల్లారాయి తవ్వకాలు..
- రిజర్వ్ ఫారెస్ట్ లో భారీ యంత్రాలు సహాయంతో భారీ తవ్వకాలు..
- గూడూరు గ్రామంలో ఏకంగా వాగు నుండి సుమారు 30ఎకరాల విస్తీర్ణం లో భారీ తవ్వకాలు..
- తరలింపు కి సిద్ధంగా సుమారు 20 లారీలకు సరిపడ తెల్లారాయి నిల్వలు..
- గుట్టుచప్పుడు కాకుండా యధేచ్ఛగా దందా నిర్వహిస్తున్న తెల్లారాయి మాఫియా...
- ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ వాగుల్లో,అటవీశాఖ ప్రభుత్వ భూముల్లో తెల్లారాయి తవ్వకాలు..
- చోద్యం చూస్తున్న సంబంధిత రెవెన్యూ,అటవీశాఖ మరియు తదితర శాఖల అధికారులు...



నేటి శుభోదయ (పోలవరం జిల్లా ప్రతినిధి): అక్రమ తెల్లారాయి తవ్వకాలు ఏజెన్సీ ప్రాంతంలో విచ్చలవిడిగా జరుగుతున్నాయి అందుకు కేరాఫ్ అడ్రస్ గా చింతూరు మండలం ఉంది అనడంలో ఎటువంటి సందేహం లేదు.జరుగుతున్న అక్రమ తంతు అంతా కళ్ళకు కట్టినట్లు కనబడుతున్న దుస్తితి..దీనికి సంబంధించిన వివరాల లోకి వెళ్తే ఎటువంటి అనుమతులు లేకుండా తప్పుడు అనుమతులు చూపుతూ కొందరు వ్యక్తులు చింతూరు మండలం గూడూరు ,మధుగురు ప్రాంతాల్లో ఏకంగా ప్రవహిస్తున్న వాగు కి ఆనకట్ట వేసి సుమారు ఒక 30 ఎకరాల విస్తీర్ణం లో గల భూమిలో ఈ అక్రమ తెల్లారాయి తవ్వకాలు జరుపుతున్నారు.ఇందులో విడ్డూరం ఏమిటంటే వారు నిర్వహిస్తున్న అక్రమ తెల్లారాయి తవ్వకాలు అంతా కూడా ఏకంగా రిజర్వ్ ఫారెస్ట్ భూమిలో యధేచ్ఛగా దందా నిర్వహిస్తున్నారు.భారీ యంత్రాలు సహాయంతో సుమారు వాగులో నుండి 30అడుగుల మేర లోతు తవ్వి భూమిలో ఉన్న తెల్లారాయి నిల్వలను బయట గుట్టలుగా పోసి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు.భారీ భారీ యంత్రాలు, ప్రోక్లిను లు ఉపయోగించి అటవీశాఖ భూమిలో యధేచ్ఛగా దందా నిర్వహిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న చట్టాలను ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా ఈ ఆకారం మైనింగ్ నిర్వహిస్తున్న కూడా సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఏజెన్సీ ప్రాంతంలో అందులో అటవీశాఖ భూమి లో ఎటువంటి అనుమతులు లేకుండా భారీ యంత్రాలు వినియోగం అనేది చట్ట రీత్యా నేరం అయినను ఈ మైనింగ్ మాఫియా మాత్రం చట్టాలు అన్ని వారి చుట్టలు అన్నట్లు వారి వ్యవహార శైలి ఉంది.ఇష్టానుసారంగా దందా సాగిస్తూ లక్షల్లో ఆదాయం దండుకుంటున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తనట్లు వ్యవహరించడం పై పలు అనుమానాలకు దారి తీస్తున్నట్లు మండల ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చట్టాలను పరిరక్షించాల్సిన సంబంధిత అటవీశాఖ, రెవెన్యూ శాఖ ల అధికారులు ఇకనైనా వారి నిదావస్త వీడి ఈ అక్రమ తెల్లారాయి తవ్వకాలు చేస్తున్న వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకొని ఈ మైనింగ్ మాఫియా కు అడ్డుకట్ట వెయ్యాలని అలాగే జిల్లా కలెక్టర్ వారు ఈ మైనింగ్ మాఫియా పై ప్రత్యేక దృష్టి సారించాలని అదేవిధంగా ఏజెన్సీ చట్టాలను పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు.











# మళ్లీ సిఎన్‌జి ధరల పెంపు ..!




న్యూఢిల్లీ : కేంద్రం మళ్లీ షాకిచ్చింది. సిఎన్‌జి ధరలను మరోసారి పెంచింది. కిలో సిఎన్‌జి పై రూపాయి పెంచింది. పెరిగిన ధరలు మంగళవారం నుండే అమలులోకి వచ్చాయి. ఈ తాజా పెంపుతో ఢిల్లీలో సిఎన్‌జి ధర రూ.81.09 నుంచి రూ.83.09కి చేరింది. సిఎన్‌జి ధరలను పెంచడం మే 15వ తేదీ నుంచి ఇది నాలుగోసారి కావడం గమనార్హం. మే 15వ తేదీన మొదట కిలోకు రూ.2 పెంచగా, అనంతరం రెండుసార్లు ఒక్క రూపాయి చొప్పున కేంద్రం పెంచింది. తాజాగా మరో రూ.2 పెరగడంతో నాలుగోసారి సిఎన్‌జి ధరలు పెరిగినట్లయింది. గత 11 రోజుల్లో మొత్తం రూ.7 వరకు ధరలు పెరగడంతో వాహనదారులు, ఆటో, క్యాబ్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలపై అదనపు భారం పడనుంది. ఎన్నికల ముందు ఇంధన ధరలు పెంచబోమని పదే పదే ప్రకటించిన కేంద్రం ... ఎన్నికలు ముగిశాక వరుసగా ధరలు పెంచుకుంటూ పోతున్నది. తాజాగా మరోసారి ఇంధన ధరలను పెంచింది. సోమవారం రోజున పెట్రోల్‌పై లీటర్‌కు రూ. 2.61, డీజిల్‌పై లీటర్‌కు రూ. 2.71 చొప్పున ధరలు పెరిగాయి. తాజా పెంపుతో మే 15 నుంచి లీటర్‌కు మొత్తం పెంపు రూ.7.5కు చేరింది. గడచిన 11 రోజుల్లో ఇంధన ధరలు పెరుగడం ఇది నాలుగోసారి. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 99.51 నుంచి రూ. 102.12 చేరుకోగా లీటర్ డీజిల్ ధర రూ. 92.49 నుంచి రూ. 95.20కి పెరిగింది.

# బోల్తాపడిన ప్రైవేటు బస్సు - ఆరుగురు మృతి




ఉన్నావ్ (యుపి) : ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. డిల్లీ నుంచి బీహార్ వైపు వెళుతున్న ఒక ప్రైవేటు బస్సు ఆగ్రా-లక్నో ఎక్స్‌ప్రెస్‌వేపై అదుపు తప్పి బోల్తా పడటంతో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంలో మరో పది మందికి పైగా ?ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం ఉన్నావ్ పరిధిలోని అరస్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో, ఎక్స్‌ప్రెస్‌వేపై 262వ కిలోమీటర్ మైలురాయి వద్ద చోటుచేసుకుంది. బస్సు వేగంగా వెళుతుండగా అదుపుతప్పి బోల్తా పడటంతో ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని, సహాయక చర్యలను వేగవంతం చేశాయి. గాయపడిన వారిని తక్షణమే సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో మరణించినవారిలో ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్, ఒక ఖైదీ ఉన్నట్లు అరస్ ఎస్.ఓ సంజీవ్ కుశ్వాహ తెలిపారు. మృతుడైన సబ్-ఇన్‌స్పెక్టర్‌ను రామచంద్రగా గుర్తించారు. ఆయన తన విధి నిర్వహణలో భాగంగా ఖైదీ ఛత్రపాల్‌ను సివాన్ నుంచి డిల్లీకి తీసుకెళ్లి, తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రయాణికులను మెరుగైన వైద్యం కోసం లక్నోలోని ట్రామా సెంటర్‌కు రిఫర్ చేశారు. కాగా మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించామని పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగుతోంది.

# చిన్నారులతో వెళుతున్న మినీ బస్సును ఢీకొట్టిన రైలు



బెల్జియం : ఉత్తర బెల్జియంలో మంగళవారం ఘోర ప్రమాదం జరిగింది. ఏడుగురు పిల్లతో వెళుతున్న ఓ మినీ బస్సును రైలు కొట్టగా పలువురు మృతి చెందారని అధికారులు తెతలిపారు. బుగ్గెన్‌హౌట్ గ్రామంలోని లెవెల్ క్రాసింగ్ వద్ద ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో మినీ బస్సు పూర్తిగా ధ్వంసమైనట్లు బెల్జియన్ మీడియా ఫుటేజ్‌లో కనిపిస్తుంది. కాగా ఈ ఘటనపై పోలీసు అధికారి ఫ్రెడరిక్ సాక్రే మీడియాతో మాట్లాడారు. మంగళవారం ఉదయం 8.08 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. సుమారు కిలోమీటరు దూరంలో ఉన్న స్టేషన్‌లో ఆగాల్సిన రైలు ఆగకుండా మినీబస్సుని ఢీకొట్టింది. ఈ బస్సులో ఏడుగురు పిల్లలు, ఒక సూపర్‌వైజర్, ఒక డ్రైవర్ ఉన్నారు పోలీసు అధికారి తెలిపారు. అయితే ఈ ప్రమాదంలో ఎంతమంది చనిపోయారనే విషయాన్ని మాత్రం ఫ్రెడరిక్ సాక్రే వెల్లడించలేదు. ఈ ఘటనపై బెల్జియం అంతర్గత వ్యవహారాల మంత్రి బెర్నార్డ్ క్వింటిన్ విచారం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో బాధితులకు, వారి ప్రియమైన వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇక ఈ ఘటన ఇయు చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ హృదయవిదారకరమని అన్నారు.

# ఇంటర్నెట్ పునరుద్ధరణ ఇరాన్ అధ్యక్షుడు ఉత్తర్వులు జారీ



టెహ్రాన్ : అమెరికా- ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఇరాన్‌లో గత కొన్ని నెలలుగా ఇంటర్నెట్ నిలిచిపోయింది. తాజాగా ఇంటర్నెట్ కనెక్టివిటీపై విధించిన ఆంక్షలను సమీక్షించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక సైబర్‌స్పేస్ టాస్క్‌ఫోర్స్ తీసుకున్న నిర్ణయం మేరకు, రాబోయే రోజుల్లో ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ సదుపాయాన్ని పునరుద్ధరించే ప్రణాళికలను ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ ఇప్పటికే ఇంటర్నెట్ సదుపాయాన్ని పునఃప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఫాతిమా మొహాజెరానీ మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు. కాగా, రాబోయే రోజుల్లో ప్రజల న్యాయమైన హక్కు అయిన ఇంటర్నెట్ సదుపాయాన్ని పునరుద్ధరించగలమని ఆశిస్తున్నాము అని అధ్యక్షుడు డిఫెన్స్ మ్యూజియం గార్డెన్‌లో జరిగిన మీడియా సమావేశంలో అన్నారు. దాదాపు 87 రోజులకి పైగా అక్కడ ఇంటర్నెట్ నిలిచిపోయింది.

# ఆకాశానికి ఇంధన రేట్లు



అమరావతి: రాష్ట్రంలోని వినియోగదారులపై మరోసారి ఇంధన పిడుగు పడింది. గడిచిన పది రోజుల్లో నాలుగుసార్లు పెట్రోల్, డీజిల్ రేట్లు పెంపుతో సామాన్య, రవాణా రంగం కుదేలవుతోంది. దాదాపు పెట్రోల్‌పై రూ.7.98, డీజిల్‌పై రూ.7.75 పెరగడంతో తీవ్ర ఆర్థిక భారం పడుతోంది. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంధన రేట్లు ఆకాశాన్ని తాకుతున్నాయి. రోజులు వ్యవధిలోనే నిత్యం పెరుగుతూ బడుగు జీవుల జీవనం అస్తవ్యస్తంగా మారుతోంది. రాష్ట్రంలో రోజుకు 9 వేల కిలో లీటర్ల పెట్రోల్, 20 వేల కిలోలీటర్ల డీజిల్ వినియోగం కనిపిస్తోంది. ప్రస్తుతం పెరిగిన ఇంధన రేట్లతో సామాన్యులపై ఏడాదికి పెట్రోల్‌పై రూ.2,600 కోట్లు, డీజిల్‌పై రూ.5,400 కోట్లు వెరసి మొత్తం రూ.8వేల కోట్లు భారం మోపుతోంది.

## పది రోజుల్లో నాలుగు సార్లు పెంపు..

రాష్ట్రవ్యాప్తంగా ఇంధన రేట్లు భారీగా పెరగ్గా.. అత్యధికంగా శ్రీసత్యసాయి జిల్లాలో లీటరు పెట్రోల్ రూ.118.39, డీజిల్ రూ.106.11 వరకు ఎగబాకింది. పదిరోజుల కిందట లీటరు పెట్రోల్ రూ.109.74, డీజిల్ రూ.97.47గా ఉంది. ఈ నెలలోనే వరుసగా 15, 19, 24, 25 తేదీల్లో రేట్లు పెంచడంతో దాదాపు డీజిల్, పెట్రోల్‌పై సగటున రూ.8(జిల్లాలను బట్టి రేట్లు మారతాయి) వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తోంది.

## ఫుల్ ట్యాంక్ నిల్..

ప్రస్తుతం రాష్ట్రంలో ఇంధన రేట్లు పైపైకి ఎగబాకుతుంటే మరోవైపు వాహనాలకు ఫుల్ ట్యాంక్‌పై పరిమితులు విధిస్తుండడం కొసమెరుపు. రేట్లు పెంచినప్పుడు దానికి తగ్గట్టుగా ఇంధనం సరఫరా చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైనట్టు స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పుడు ఒక లావాదేవీకి కేవలం 200 లీటర్లకు మాత్రమే పరిమితి కొనసాగుతోంది. ఇక్కడ వాణిజ్య వాహనాలు, సరుకు, ప్రజా రవాణా వాహనాలు సగటున 350--400 లీటర్ల కంటే ఎక్కువ ఇంధన ట్యాంక్ సామర్థ్యంతో నడుస్తాయి. కానీ, ప్రభుత్వం 200 లీటర్ల లోపే కట్టడి చేస్తుండడంతో పదేపదే పెట్రోల్ బంకుల వద్ద సమయాన్ని వృథా చేసుకోవాల్సి వస్తోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## డీలర్లు నోటీసులా?

200 లీటర్లకు మించి ఇంధనాన్ని ఒకే లావాదేవీలో నింపితే డీలర్లకు ఆయిల్ కంపెనీలు ఆటోమేషన్ సిస్టమ్ ద్వారా నోటీసులు జారీ చేసి, విక్రయాలను నిలిపివేస్తుంటే ప్రభుత్వం వేడుక చూస్తోంది. ఫలితంగా డీలర్లతో పాటు పెట్రోల్ బంకుల్లో పని చేసే సిబ్బంది జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోంది. పైగా ఆస్పత్రులు, ఆక్వా, వ్యవసాయం, బోరువెల్స్ నిర్వహణలో జనరేటర్లు వినియోగించే వారికి అరకొర ఇంధనం అందిస్తే తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఇంధన రంగంలో ఇన్ని సమస్యలు ఉన్నా.. చంద్రబాబు ప్రభుత్వం పరిష్కార మార్గాలు చూపకుండా.. ఇష్టారీతిన ఇంధన ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తోంది.

# యువత నిరసన




దేశాన్ని షేక్ చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ(సిజెపి) విస్ఫోటనం ఇక్కడి యువతలో, ముఖ్యంగా నిరుద్యోగుల్లో గూడుకట్టుకున్న నిరసనాగ్నికి ప్రతిరూపం. కాగా సిజెపి ఎత్తుకున్న సోషల్ మీడియా ఉద్యమం లావాలా ఎగసిపడుతుండటం, తక్కువ సమయంలోనే అత్యధిక ఫాలోవర్లతో సంచలనం కలిగించడం పట్ల కేంద్రంలో పాలక బిజెపికి గంగవెర్రులెత్తుతోంది. సిజెపి వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను చంపేస్తామంటూ బెదిరింపులు, ఆ పార్టీ అధికారిక వెబ్‌సైట్ తొలగింపు, ఎక్స్ ఖాతా నిలిపివేత, ఇన్‌స్టాగ్రాం హ్యాకింగ్ వంటివి చకచకా జరిగిపోవడానికి వెనుక కేంద్ర బిజెపి జోక్యం కనిపిస్తుంది. ఒక విద్యార్థి నిర్వహిస్తున్న సోషల్ మీడియా ఉద్యమానికి మోడీ ప్రభుత్వం ఎంతగానో భయపడుతోందని ఈ చర్యలు రూఢి పరుస్తున్నాయి. వ్యక్తిగతంగా నరేంద్ర మోడీ, పార్టీగా బిజెపి సోషల్ మీడియా ద్వారానే అమిత ప్రచారం పొంది అధికారంలోకొచ్చారన్నది జగద్విదితం. విద్వేషాలను ఆ వేదికలుగానే రెచ్చగొట్టాయి. సోషల్ మీడియాను అంతగా ఉపయోగపెట్టుకున్న బిజెపి నిరసనలన్నా, ప్రశ్నించడమన్నా తట్టుకోలేదు. అందుకే సోషల్ మీడియాకు హద్దులు కావాలని కోరుకుంటోంది. అందులో భాగంగా సిజెపి ప్రచారాన్ని అణచివేత, నిర్బంధాలతో నియంత్రిస్తోంది. సిజెపి సోషల్ మీడియా ఖాతాల స్తంభన రాజ్యాంగ విరుద్ధం. ప్రజాస్వామ్య హననం. భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం. అందుకే కేంద్రం చర్యలపై ప్రతిపక్షాలు, హక్కుల కార్యకర్తలు, సోషయల్ మీడియా యాక్టివిస్టులు, యువత నుంచి ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. ఈ నెల 15న ఒక కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మిశ్రా నిరుద్యోగులను బొద్దింకలు (కాక్రోచ్)తో పోల్చుతూ వ్యాఖ్యానించిన 48 గంటల్లో బోస్టన్‌లో చదువుతున్న అభిజీత్ సిజెపి పేరిట సోషల్ మీడియా వేదికగా సెటైరికల్ (వ్యంగ్య) పోస్టులతో ఉద్యమం లేవదీశారు. నిరుద్యోగం, ప్రభుత్వాల విధానాల లక్ష్యంగా ప్రచారం సాగిస్తున్నారు. ధనవంతులు, కుటుంబ నేపథ్యం, విద్రోహ ప్రసంగాలను నిరసించారు. కొన్ని రోజుల్లోనే ఆ ఉద్యమానికి దేశంలోని యువత లక్షల్లో ఆకర్షితులయ్యారు. సిజెపి ఇన్‌స్టాలో ఫాలోవర్ల సంఖ్య వారం రోజుల్లోనే రెండు కోట్లకు చేరడాన్ని బట్టి యువతలో, నిరుద్యోగుల్లో అసంతృప్తి, నిరసన, ఆగ్రహం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. బెంబేలెత్తిన మోడీ ప్రభుత్వం సిజెపి ఉద్యమంపై ఉక్కుపాదం మోపింది. తనకు ఇష్టం లేని వారిపై జాతి వ్యతిరేకులుగా పాకిస్తాన్, చైనా ఏజెంట్లుగా ముద్ర వేయడం బిజెపి, పరివారానికి అలవాటే. సిజెపిపైనా అదే అస్త్రం ప్రయోగించారు కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు. సిజెపిపైనా, అభిజీత్‌పై పాక్ ముద్ర వేశారు. ఆ పార్టీ ఫాలోవర్లు పాకిస్తాన్, బంగ్లాదేశ్ వారుగా హిందూ మతోన్మాద పడిగట్టు పదాలతో వాక్చాపల్యానికి పోయారు. దానికి అభిజిత్ ఆధారాలతో సహా తిప్పికొట్టారు. తన ఫాలోవర్లలో 94 శాతం ఇండియా వారేనని భౌగోళిక సమాచారాన్ని వెల్లడించి బిజెపి ప్రభుత్వానికి కంగు తినిపించారు. అయినాసరే, నిరసన గొంతు నొక్కేందుకే బిజెపి సర్కార్ ఉపక్రమించడం ద్వారా ప్రజాస్వామిక హక్కులను కాలరాసేందుకే నిర్ణయించుకోవడం ఆందోళనకరం. బిజెపి పుష్కరకాల ఏలుబడిలో నిరుద్యోగం ఎప్పటికప్పుడు కొత్త రికార్డులు బద్దలు కొడుతోంది. అధికారంలోకి రాకముందు మోడీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలని హామీ ఇచ్చి మాట తప్పారు. మేక్ ఇన్ ఇండియా, వికసిత్ భారత్ వంటివి నిరుద్యోగులను వెక్కిరిస్తున్నాయి. ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఎఫ్‌డిఐలు, పెట్టుబడులు కార్పొరేట్లకే లాభిస్తున్నాయి. వాళ్ల కోసమే లేబర్ కోడ్లు. ప్రభుత్వరంగంలో కొత్త రిక్రూట్‌మెంట్‌లు లేవు. డిజిల్ పేరిట ఉద్యోగాలు రద్దవుతున్నాయి. అవినీతి, నీట్ పరీక్ష పేపర్ లీకేజీల వంటివి సరేసరి. ఈ విధానాలపై యువతలో, నిరుద్యోగుల్లో అసహనం తీవ్రమవుతోంది. సిజెపి రేపిన సంచలనం సారాంశం ఇదే.

నేటి శుభోదయ
బుధవారం - 27 -మే - 2026

# మన శరీరంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉందని ఎలా గుర్తించాలి..?
# ఇమ్యూనిటీ పవర్ తగ్గితే కనిపించే లక్షణాలు ఏమిటి..?



సీజన్లు మారినప్పుడు, వాతావరణం మరీ చల్లగా ఉన్నప్పుడు, లేదా ఒకరి నుంచి మరొకరికి పలు వ్యాధులు వ్యాప్తి చెందుతుంటాయి. దగ్గు, జలుబు ఫ్లూ వంటివి ఈ కోవకు చెందుతాయి. ఈ క్రమంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఇవి త్వరగా వస్తాయి. రోజుల తరబడి అలాగే ఉంటాయి. ఒకవేళ తగ్గినా కొన్ని రోజులకు మళ్లీ వస్తుంటాయి. అయితే రోగాలు రాకుండా ఉండేందుకు గాను రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉండడం అవసరం. రోగ నిరోధక శక్తి తగినంతగా లేకపోతే తరచూ రోగాల బారిన పడాల్సి ఉంటుంది. కరోనా సమయంలోనూ ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవారిపైనే వైరస్ ఎక్కువగా ప్రభావం చూపించింది. అందువల్ల రోగ నిరోధక శక్తిని పెంచుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అయితే ఎవరిలో అయినా సరే రోగ నిరోధక శక్తి తక్కువగా ఉందని ఎలా తెలుస్తుంది..? రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలంటే ఏం చేయాలి..? వంటి విషయాలను వైద్యులు వెల్లడిస్తున్నారు.

### తరచూ దగ్గు, జలుబు, జ్వరం..

రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటే అలాంటి వారికి తరచూ దగ్గు, జలుబు, జ్వరం వస్తుంటాయి. ఒక పట్టాన తగ్గవు. తగ్గినా మళ్లీ మళ్లీ వస్తాయి. తరచూ ఏదో ఒక అనారోగ్య సమస్య ఇబ్బందులకు గురి చేస్తుంది. అలాగే రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటే తీవ్రమైన ఒత్తిడి బారిన పడతారు. ఎవరైనా ఒత్తిడిని అధికంగా ఎదుర్కొంటున్నట్లయితే వారిలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుందని భావించాలి. ఒత్తిడి లేదా డిప్రెషన్ అధికంగా ఉన్నవారిలో రోగ నిరోధక శక్తి క్రమంగా తగ్గుతుంది. దీంతో వారు తరచూ సీజనల్ వ్యాధుల బారిన పడుతుంటారు. తరచూ జీర్ణ సమస్యలు వస్తున్నా కూడా రోగ నిరోధక శక్తి తక్కువగా ఉందని భావించాలి. ముఖ్యంగా ఇలాంటి వారికి పొట్టలో ఎల్లప్పుడూ అసౌకర్యంగా ఉంటుంది. తిన్న వెంటనే విరేచనానికి వెళ్లాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఈ సమస్యలు కూడా రోగ నిరోధక శక్తి తక్కువగా ఉందని తెలియజేస్తాయి.

### గాయాలు, పుండ్లు మానడం..

రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటే గాయాలు, పుండ్లు మానడం కూడా ఆలస్యం అవుతుంది. సాధారణంగా డయాబెటిస్ ఉన్నవారికి ఇలా జరుగుతుంది. కానీ మీకు డయాబెటిస్ లేకపోయినా గాయాలు, పుండ్లు ఆలస్యంగా మానుతున్నాయంటే మీలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉందని అర్థం చేసుకోవాలి. అలాగే ఇమ్యూనిటీ పవర్ తక్కువగా ఉంటే తరచూ ఇన్‌ఫెక్షన్ల బారిన పడుతుంటారు. ముఖ్యంగా చర్మ ఇన్‌ఫెక్షన్లు లేదా బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. ఇవి రోగాలను కలగజేస్తాయి. ముఖ్యంగా తరచూ జ్వరం వస్తుంది. ఇవన్నీ ఇమ్యూనిటీ తక్కువగా ఉందనే విషయాన్ని తెలియజేస్తాయి. అలాగే ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవారు అసలు ఏ పనిచేయకపోయినా తీవ్రంగా అలసిపోయినట్లు ఫీలవుతారు. తీవ్రమైన అలసట, నీరసం ఉంటాయి. ఇలా ఇమ్యూనిటీ తక్కువగా ఉన్న విషయాన్ని సులభంగా గుర్తించవచ్చు. అయితే కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకుంటే ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు.

### ఈ ఆహారాలను తినాలి..


సిట్రస్ జాతికి చెందిన నిమ్మ, నారింజ వంటి పండ్లను రోజూ తింటుంటే ఇమ్యూనిటీ అధికంగా పెరుగుతుంది. వీటిల్లో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే జింక్ అధికంగా ఉండే చేపలు, రొయ్యలు, చికెన్, మటన్, మటన్ లివర్, పప్పు దినుసులు, గుమ్మడి విత్తనాలు, నువ్వులు, అవిసె గింజలు, చియా విత్తనాలు, బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్‌ను తింటున్నా కూడా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రోజూ రాత్రి పూట పసుపును పాలలో కలిపి తాగుతుంటే ఉపయోగం ఉంటుంది. రాత్రి పూట భోజనం చేసిన తరువాత దాల్చిన చెక్క వేసి మరిగించిన నీళ్లను తాగవచ్చు. లేదా రెండు లవంగాలను నోట్లో వేసుకుని నమిలి తినవచ్చు. భోజనానికి ముందు ఒక టీస్పూన్ అల్లం రసాన్ని రోజుకు 2 సార్లు సేవిస్తుండాలి. చేపలను వారంలో కనీసం రెండు సార్లు తినాలి. ఇలా ఆయా ఆహారాలను తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీని సులభంగా పెంచుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# రోజంతా గంటల తరబడి కూర్చుని పనిచేసేవారికి అలర్ట్..
# ఈ సమస్యలు వచ్చే ప్రమాదం అధికం..

ఆధునిక జీవనశైలిలో రోజుకు 8 గంటలకు పైగా కూర్చునే అలవాటు చాలా మందికి సాధారణంగా మారిపోయింది. ఆఫీసులో కంప్యూటర్ ముందు పని చేయడం, ట్రాఫిక్‌లో ఎక్కువసేపు డ్రైవింగ్ చేయడం లేదా ఇంటికి వచ్చాక కూడా మొబైల్, టీవీల ఎదుట గంటల తరబడి కూర్చోవడం వల్ల శరీరంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ముఖ్యంగా కాళ్లలో రక్త ప్రసరణ దెబ్బతిని, భవిష్యత్తులో రక్తనాళాల సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరం సహజంగా కదలికల కోసం నిర్మాణమైందని, కానీ ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కాళ్ల కండరాలు పనిచేయకుండా పోతాయని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా కాళ్ల కండరాల కదలికలే రక్తాన్ని తిరిగి గుండె వైపు పంపించడంలో సహాయపడతాయి. అయితే గంటల తరబడి కూర్చుంటే ఈ ప్రక్రియ మందగించి రక్తం కాళ్లలోనే నిలిచిపోవడం ప్రారంభమవుతుంది. దీని వల్ల క్రమంగా రక్తనాళాల పనితీరు దెబ్బతింటుందని పేర్కొంటున్నారు.

### వాపులు రావడం..

కాళ్లలో రక్త ప్రసరణ సరిగా లేకపోతే మొదట కనిపించే ముఖ్య లక్షణాల్లో ఒకటి మడమలు, పాదాలు, కాళ్ల దిగువ భాగంలో వాపు రావడం. దీన్ని పెరిఫెరల్ ఎడిమా అని పిలుస్తారు. ఎక్కువసేపు కూర్చోవడం వల్ల రక్తం కాళ్లలో నిలిచిపోవడంతో ద్రవం చర్మ కణజాలాల్లోకి చేరి వాపులకు కారణమవుతుంది. రోజు ముగిసే సమయానికి చెప్పులు బిగుతుగా అనిపించడం లేదా సాక్స్ తీసేసిన తర్వాత మడమల వద్ద గాట్లు కనిపించడం ఈ సమస్యకు సంకేతాలుగా చెప్పవచ్చు. అలాగే స్పైడర్ వీన్స్, వెరికోస్ వీన్స్ కనిపించడం కూడా ఇంకో ముఖ్య హెచ్చరిక సంకేతంగా చెప్పవచ్చు. సాధారణంగా రక్తనాళాల్లో ఉండే చిన్న వాల్వులు రక్తం వెనక్కి వెళ్లకుండా అడ్డుకుంటాయి. కానీ ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కాళ్లలో ఒత్తిడి పెరిగి ఈ వాల్వులు బలహీనపడతాయి. ఫలితంగా చర్మం కింద ఎరుపు, నీలం లేదా ఊదా రంగులో సన్నని రక్తనాళాలు కనిపించడం ప్రారంభమవుతుంది. మరింత తీవ్రమైతే పెద్దగా వాపులకు గురై, మెలికలు తిరిగిన నీలి రంగు రక్తనాళాలు బయటకు కనిపిస్తాయి. ఇవి కేవలం అందానికి సంబంధించిన సమస్యలే కాకుండా రక్త ప్రసరణలో లోపానికి



సంకేతాలని వైద్యులు చెబుతున్నారు.

### డీప్ వెయిన్ థ్రాంబోసిస్..

చాలాసేపు కూర్చున్న తర్వాత కాళ్లలో చిమ్మటలు రావడం, నిస్సత్తువగా అనిపించడం లేదా సూదులతో గుచ్చినట్లుగా అనిపించడం కూడా ప్రమాద సూచికలుగా చెబుతున్నారు. రక్త ప్రసరణ తగ్గిపోవడంతో నరాలకు సరైన ఆక్సిజన్, పోషకాలు అందక ఈ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా కాళ్లు ముడుచుకుని కూర్చోవడం లేదా సరైన కుర్చీలు ఉపయోగించకపోవడం వల్ల నరాలపై ఒత్తిడి పెరిగి పరిస్థితి మరింత తీవ్రమవుతుంది. ఎక్కువసేపు కదలకుండా ఉండటం వల్ల వచ్చే అత్యంత ప్రమాదకర పరిస్థితి డీప్ వెయిన్ థ్రాంబోసిస్ (ఐఎు). కాళ్ల లోతైన రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టడం వల్ల ఈ సమస్య వస్తుంది. ఆ గడ్డ రక్తప్రసరణ ద్వారా ఊపిరితిత్తులకు చేరితే ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఎక్కువసేపు కూర్చునే ఉద్యోగాలు చేసే వారు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి.

### చిన్న చిన్న అలవాట్లే..

ఈ సమస్యలను నివారించడానికి చిన్న చిన్న అలవాట్లే చాలనని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి 30 నుంచి 60 నిమిషాలకు ఒకసారి లేచి నడవడం, స్ట్రెచింగ్ చేయడం, కాళ్ల వ్యాయామాలు చేయడం మంచిది. కూర్చునేటప్పుడు రెండు కాళ్లను నేలపై సరిగా ఉంచడం, కాళ్లు మడవకుండా ఉండడం, రోజులో కొంతసేపు కాళ్లను గుండె స్థాయి కంటే ఎత్తుగా పెట్టుకుని విశ్రాంతి తీసుకోవడం ద్వారా రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. రోజంతా కుర్చీలో కూర్చోవడం తప్పనిసరి అయినా, కాళ్ల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. చిన్న లక్షణాలను ముందుగానే గుర్తిస్తే భవిష్యత్తులో తీవ్రమైన రక్తనాళాల సమస్యలను నివారించవచ్చు.

# ఈ-స్కూటర్లకు హోండా గుడ్‌బై!



న్యూఢిల్లీ, నవంబర్ 22:యాక్టివా ఎలక్ట్రిక్ స్కూటర్‌కు హోండా గుడ్‌బై పలుకబోతున్నదా అంటే ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. ఎంతో ఆర్భాటంగా దేశీయ మార్కెట్లో ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసిన జపాన్ వాహన సంస్థ హోండా..ఈ స్కూటర్‌కు డిమాండ్ బాగానే ఉన్నప్పటికీ గడిచిన నాలుగు నెలలుగా ఉత్పత్తిని నిలిపివేసినట్టు తెలుస్తున్నది. దేశీయ ఆటోమొబైల్ తయారీదారుల సంఘం(సియామ్) తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈ విషయం బట్టబయలు అయింది. ఈ ఏడాది ఆగస్టు నెల నుంచి ఇప్పటి వరకు ఉత్పత్తిని నిలిపివేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి జూలై వరకు ఆరు నెలలపాటు 11,168 యూనిట్ల ఎలక్ట్రిక్ యాక్టివా ఈ, క్యూసీఐ మాడళ్లను ఉత్పత్తి చేసింది. వీటిలో సగం 5,201 యూనిట్లను డీలర్లకు డెలివరీ చేసింది. విక్రయాలు ఆ స్థాయిలో లేకపోవడంతో ఉత్పత్తిని నిలిపివేసినట్టు తెలుస్తున్నది. ఈ 5,201 యూనిట్లలో 4,461 యూనిట్లు క్యూసీఐ మాడల్ కాగా, మిగతా 740 యాక్టివా ఈ మాడల్ మాత్రమే. తన బ్రాండ్ నుంచి తొలి ఈ-స్కూటర్ ఇదే కావడం విశేషం. ప్రస్తుతం హోండా యాక్టివా ఈ స్కూటర్ ధర రూ.1.17 లక్షలు కాగా, క్యూసీ1 మాడల్ ధర రూ.90,022గా నిర్ణయించింది. సింగిల్ చార్జింగ్‌లో 102 కిలోమీటర్ల వరకు ప్రయాణించనున్నది. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న ఈ స్కూటర్ల ధరల్లో ఇదే తక్కువ అయినప్పటికీ కొనుగోలుదారులు పెద్దగా ఆసక్తి చూపకపోవడం విశేషం. ప్రస్తుతం మార్కెట్లో హోండా స్కూటర్లతోపాటు బజాజ్, టీవీఎస్, ఏథర్, ఓలా, హీరో మోటోకార్ప్‌లు పలు మాడళ్లను విక్రయిస్తున్నాయి.

# మిక్స్‌డ్ వెజిటబుల్ సలాడ్‌ను ఇలా తయారు చేసుకుని రోజూ తినండి.. ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు..!

ఆరోగ్యంగా ఉండడం కోసం అనేక మంది రోజూ పౌష్టికాహారాన్ని తింటుంటారు. అన్ని పోషకాలు కలిగి ఉండే ఆహారాలను రోజూ తింటారు. ఈ క్రమంలోనే కూరగాయలు ఇలాంటి ఆహారాల్లో ముందు వరుసలో నిలుస్తాయని చెప్పవచ్చు. కూరగాయలను తాజాగా రోజూ తింటే అనేక లాభాలు కలుగుతాయి. అందుకనే చాలా మంది వెజిటబుల్ సలాడ్ రూపంలో కూరగాయలను తింటారు. అయితే వెజిటబుల్ సలాడ్‌ను ఎలా తయారు చేసుకోవాలి, ఇందులో ఎలాంటి కూరగాయలను ఉపయోగించాలి.. అన్న విషయాలు చాలా మందికి తెలియవు. కానీ దీన్ని చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు. పైగా ఇందులో వాడే కూరగాయలు లేదా పదార్థాలు అన్నీ మనకు అందుబాటులో ఉండేవే. ఈ క్రమంలోనే ఇలా వెజిటబుల్ సలాడ్‌ను తయారు చేసి రోజూ తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



### మిక్స్‌డ్ వెజిటబుల్ సలాడ్ తయారీ ఇలా..

వెజిటబుల్ సలాడ్ తయారీకి గాను 1 టీస్పూన్ ఆలివ్ ఆయిల్, 3 బేబీ కార్న్, 1 లేదా 2 టమాటాలు, 1 గ్రీన్ క్యాప్సికం, 1 పసుపు రంగు క్యాప్సికం, 2 క్యారెట్లు, 8 నుంచి 10 గ్రీన్ బీన్స్, 1 బ్రోకలీని తీసుకోవాల్సి ఉంటుంది. ఇక వెజిటబుల్ సలాడ్‌ను ఎలా తయారు చేయాలంటే.. మొదట బ్రోకలీని వేడి నీటిలో కొంత సమయం ఉడకబెట్టాలి. ఇది బ్రోకలీని మృదువుగా చేస్తుంది. ఇప్పుడు మిగతా కూరగాయలన్నింటినీ కట్ చేసుకోవాలి. ఒక పాన్ తీసుకుని అందులో ఆలివ్ ఆయిల్ ను వేయాలి. ఆలివ్ ఆయిల్ లేకపోతే వెన్న లేదా నెయ్యిని కూడా ఉపయోగించవచ్చు. అనంతరం అందులో బేబీ కార్న్, అన్ని తరిగిన కూరగాయల ముక్కలను వేయాలి. తరువాత కొంచెం నీరు వేసి సలాడ్ ను తక్కువ మంట మీద ఉడికించాలి. మీరు ఈ సలాడ్‌ను 5 నిమిషాలు మాత్రమే ఉడికించాలి. నీరు చాలా తక్కువగా వేయాలి. నీరు ఆవిరి అయ్యే లోపు కూరగాయలు ఉడుకుతాయి. ఇలా సలాడ్ రెడీ అవుతుంది. అనంతరం అందులో రుచికి అనుగుణంగా ఉప్పు, నల్ల మిరియాల పొడి వేసుకోవాలి. అవసరం అనుకుంటే కాస్త నిమ్మరసం చల్లుకోవచ్చు. దీంతో వెజిటబుల్ సలాడ్ రెడీ అవుతుంది. దీన్ని వేడిగా ఉన్నప్పుడు తినేయాలి. ఈ వెజిటబుల్ సలాడ్‌ను రోజూ తయారు చేసి తింటుంటే అనేక లాభాలు కలుగుతాయి.

### బరువు తగ్గేందుకు..

మిక్స్‌డ్ వెజిటెబుల్ సలాడ్‌లో వివిధ రకాల కూరగాయలు ఉంటాయి. కనుక దీన్ని తినడం ద్వారా మనకు రోజూ అన్ని పోషకాలు లభిస్తాయి. ముఖ్యంగా ఈ సలాడ్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఫైబర్ కారణంగా కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తింటారు. దీని వల్ల బరువు తగ్గడం చాలా తేలికవుతుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారు రోజూ ఈ సలాడ్‌ను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ సలాడ్‌ను తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. నీరసం, అలసట తగ్గుతాయి. బద్ధకం పోతుంది. ఉదయం ఈ సలాడ్‌ను తింటే రోజంతా ఉత్సాహంగా పనిచేయవచ్చు.

### మీకు నచ్చిన కూరగాయలతోనూ..

వెజిటబుల్ సలాడ్ వల్ల శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. శరీరంలోని నీరు అధికంగా బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడవచ్చు. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ముఖ్యంగా వేడి శరీరం ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా ఈ సలాడ్‌తో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే మిక్స్‌డ్ వెజిటబుల్ సలాడ్‌లో రోజూ ఒకే కూరగాయలను వాడాలని ఏమీ లేదు. మీకు నచ్చిన కూరగాయలు లేదా ఆకుకూరలతోనూ దీన్ని తయారు చేసుకోవచ్చు. కానీ మరీ అధికంగా ఉడికించకూడదు. అలాగే ఉప్పును మరీ ఎక్కువగా వేయకూడదు. కూరగాయలను పచ్చిగా తింటే సాల్మొనెల్లా బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ బారిన పడే అవకాశాలు ఉంటాయి. కనుక కాస్త ఉడికించి తింటే మంచిది. దీని వల్ల అనేక పోషకాలను పొంది ఆరోగ్యంగా ఉండవచ్చు.





# రెడ్ డ్రెస్ లో మానస అందాలు..

సోషల్ మీడియాను ఈ మధ్య సెలబ్రిటీలు పాపులారిటీ సంపాదించుకోవడానికి ఆయుధంగా మలుచుకుంటున్నారు. అందులో భాగంగానే అందాలు ఆరబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా తమ ట్రెండీ ఫ్యాషన్స్ తో అటు ఫ్యాషన్ ప్రియులను కూడా మెప్పిస్తున్నారు. ముఖ్యంగా తమ డ్రెస్ సెన్స్ తో అమ్మాయిలకు సరికొత్త ఫ్యాషన్ ను పరిచయం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మధ్యకాలంలో కాలేజ్ కి వెళ్ళే అమ్మాయిలు కూడా హీరోయిన్స్ డ్రెస్సింగ్ ను ఫాలో అవుతున్నారు అంటే ఇక సెలబ్రిటీలు ఏ రేంజ్ లో యువతను ఆకట్టుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. కాలానుకనుగుణంగా చాలా అందంగా తయారవుతూ అభిమానులను ఆకట్టుకుంటున్న ఈ ముద్దుగుమ్మలు.. అటు ఫాలోవర్స్ ని కూడా పెంచుకుంటున్నారు. ఒకవైపు అందాలు ఆరబోస్తూ మరొకవైపు కొన్ని ఉత్పత్తులను ప్రమోట్ చేస్తూ భారీగా ఆదాయాన్ని పెంపొందించుకుంటున్న విషయం తెలిసిందే . ఇదిలా ఉండగా ఇప్పుడు తన అందంతో ఆకట్టుకోవడమే కాకుండా తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఇలా ఘాటు మిర్చీలా రెడ్ డ్రెస్ లో ఫోటోలు షేర్ చేసి అందరినీ ఆకట్టుకుంది మానస వారణాసి.అందం , అభినయంతో అభిమానులను ఆకట్టుకునే ఈ చిన్నది సింపుల్ స్టైల్ తో మనసుకు హత్తుకునేలా ఫోటోలకు ఫోజులిచ్చింది. విషయంలోకి వెళ్తే.. సంతోష్ శోభన్ హీరోగా మానస వారణాసి హీరోయిన్గా తెరకెక్కుతున్న చిత్రం కపుల్ ఫ్రెండ్లీ . ఫిబ్రవరి 14వ తేదీన వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో ఇటీవల మంగళవారం హైదరాబాదులో ఒక ప్రెస్ మీట్ నిర్వహించింది. చిత్ర బృందం. అందులో భాగంగానే తన అద్భుతమైన డ్రెస్సింగ్ సెన్స్ తో అందర్నీ ఆకట్టుకున్న ఈమె.. అవే ఫోటోలను ఫోటోషూట్ నిర్వహించి సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఇందులో సింపుల్ స్టైల్ తో ఆకట్టుకుంటూనే మరొకవైపు గార్జియస్ లుక్ లో కనిపించి ఆడియన్స్ హృదయాలను దోచుకుంది. అసలు గుట్టు విప్పిన నిఖిల్ ఇకపోతే ఈ లుక్ లో ఈమెను చూసిన కొంతమంది అభిమానులు జూనియర్ అనుపమ అంటూ కామెంట్ కూడా చేస్తున్నారు. మొత్తానికైతే మానస వారణాసి పంచుకున్న ఈ లేటెస్ట్ ఫోటోషూట్ విపరీతంగా వైరల్గా మారింది. ఇకపోతే వాలెంటైన్స్ డే సందర్భంగా తన సినిమా విడుదలవుతున్న నేపథ్యంలో.. తాజాగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో మానస వారణాసి మాట్లాడుతూ.. ప్రేమపై తన అభిప్రాయాన్ని చెప్పుకొచ్చింది. మనం మన ఇంట్లో మన కుటుంబ సభ్యుల మధ్య ఎంత భద్రతగా ఫీల్ అవుతామో ..ప్రేమికుడి వద్ద అంతే భద్రతగా ఉండాలి. అదే అసలైన ప్రేమకు నిర్వచనం అంటూ చెప్పుకొచ్చింది.. మొత్తానికైతే అటు తన నటనతోనే కాదు ఇటు అద్భుతమైన అభిప్రాయాలను పంచుకుంటూ వార్తల్లో నిలుస్తోంది మానస వారణాసి. మానస వారణాసి తెలంగాణకు చెందిన మోడల్.. కోకోకోల మ్యూజిక్ హాల్ 2021 భారతదేశం తరఫున మిస్ వరల్డ్ పోటీలలో ప్రాతినిధ్యం వహించి పదవ స్థానంలో నిలిచింది.



# స్టైలిష్ లుక్ లో తమన్నా.. ఇలా ఎప్పుడైనా చూశారా

**బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న తమన్నా భాటియా మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారారు.**



బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న తమన్నా భాటియా మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారారు. షూటింగ్స్ తో బిజీగా ఉన్నప్పటికీ, అభిమానులతో టచ్ లో ఉండేందుకు ఆమె ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ఫోటోలు, అభిప్రాయాలు పంచుకుంటూ వస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు, పోస్ట్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల జరిగిన అత్యంత ప్రభావవంతమైన యువ భారతీయులు 2026 అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న తమన్నా, ఆ ఎక్స్పీరియన్స్ ను అభిమానులతో పంచుకున్నారు. ఆ సందర్భంగా ఆమె రాసుకొచ్చిన ఎమోషనల్ కామెంట్స్ అందరి దృష్టి ఆకర్షిస్తున్నాయి. ఆ ఈవెంట్ లో ఉన్న ఎన్విరాన్మెంట్, సహచరుల మధ్య ఉన్న అనుబంధం తనకు ఎంతో ప్రత్యేకంగా అనిపించిందని పేర్కొంది. దీపావళికి హాట్ హాట్ అప్‌డేట్! 'ఆ రాత్రి ఇప్పటికీ నా మనసులో ఉంది. అందరూ ఒకరికి ఒకరు సపోర్ట్ చేస్తూ, నిజమైన ఆనందాన్ని పంచుకున్నారు. విభిన్న రంగాల్లో ఉన్న వ్యక్తుల ప్రయాణాలను చూసి గర్వంగా అనిపించింది' అని ఆమె తన పోస్ట్ లో తెలిపారు. సహచరులు ఒకరిని ఒకరు అభినందించుకోవడం, ఎంకరేజ్ చేసుకోవడం వంటి అంశాలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని వెల్లడించారు తమన్నా. అలాగే ఆ రోజు తాను ఎలా రెడీ అయ్యారో అమ్మడు వివరించారు. సాధారణంగా తొందరపడే తనకు, ఈసారి మాత్రం ప్రతి అంశాన్ని ఆస్వాదిస్తూ నెమ్మదిగా రెడీ అయ్యానని చెప్పింది. డ్రెస్సింగ్ నుంచి స్టైలింగ్ వరకు ప్రతి చిన్న విషయానికీ ఇంపార్టెన్స్ ఇచ్చినట్లు వెల్లడించింది. ఆ ప్రాసెస్ ను ఎంతో ఎంజాయ్ చేశానని తెలిపింది. ఆ ఈవెంట్ లో తమన్నా ధరించిన డ్రెస్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

బ్లూ కలర్ లో క్రేజీ చెక్స్ డిజైన్ తో ఉన్న ఆ అవుట్ ఫిట్ లో ఆమె చాలా స్టైలిష్ గా కనిపించింది. కేప్ తో కూడిన ఆ లుక్ లో పవర్, ప్లేఫుల్ నెస్ రెండూ కలిసినట్లు అనిపించిందని ఆమె పేర్కొంది. తన పర్సనాలిటీ రిఫ్లెక్ట్ చేసేలా ఆ లుక్ ఉండటం మరింత ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు తమన్నా. 'ఆ రోజు పూర్తిగా ఆనందంతో నిండిపోయింది. అలాంటి రోజులు తొందరగా ముగించకుండా ఆస్వాదించాలి. నిజమైన సెలబ్రేషన్ అంటే మనుషులతో కలిసి పంచుకునే ఆనందం' అంటూ తన భావాలను వ్యక్తం చేసింది. ఆ అనుభవం తనకు ఎంతో ప్రత్యేకమని, జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకంగా మిగిలిపోతుందని చెప్పింది. తమన్నా పోస్ట్ కు ఫ్యాన్స్ నుంచి సూపర్ వస్తోంది. ఆమె స్టైల్, ఆలోచనలు, క్యాప్షన్ ను ప్రశంసిస్తూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఆమె అవుట్ ఫిట్, ఫోటో షూట్ పై ప్రశంసల వర్షం కురుస్తోంది. సోషల్ మీడియాలో ఆమె ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇలా సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉంటూ అభిమానులతో పంచుకుంటూ తమన్నా మరోసారి అందరి మనసులు గెలుచుకున్నారని చెప్పాలి.



# మినీ ఫ్రాక్ లో పిచ్చెక్కిస్తున్న సిమ్రాన్ చౌదరి..




ఒకవైపు సినిమాలతో బిజీగా ఉంటూనే.. మరొకవైపు అభిమానులను అలరించడానికి నిత్యం పరితపిస్తున్న హీరోయిన్స్ ఎంతోమంది ఉన్నారు. ముఖానికి మేకప్ వేసుకుని కెమెరా ముందు దర్శనమిచ్చే ఈ అమ్మాయిలు.. తమ అందాలతో యువతను విపరీతంగా అలరిస్తున్నారు అనడంలో సందేహం లేదు. నిత్యం సినిమా షూటింగ్ లతో బిజీగా ఉండే ఈ హీరోయిన్స్ అభిమానులను ఎప్పటికప్పుడు అలరించడానికి భిన్న విభిన్నమైన వస్త్రధారణలతో అలరిస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే ఫోటోషూట్ అంటూ ప్రత్యేకంగా కొన్ని ప్రదేశాలను కూడా ఎంపిక చేసుకొని తమ అందాలతో ఆడియన్స్ హృదయాలను దోచుకుంటున్నారు. అందులో భాగంగానే ప్రముఖ యంగ్ బ్యూటీ సిమ్రాన్ చౌదరి కూడా తన అందాలతో ఆకట్టుకోవడానికి మరోసారి అభిమానుల ముందుకు వచ్చేసింది. అయితే ఈసారి తన ఫోటోషూట్ ను టెన్నిస్ కోర్టు నుంచి షేర్ చేసుకోవడం గమనార్హం. స్కై బ్లూ అండ్ వైట్ మినీ స్కర్ట్ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసింది. పైగా ఉల్లి పొరలాంటి వైట్ కలర్ షర్ట్ ధరించి పలు రకాల ఫోజులతో యువతను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సిమ్రాన్ చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడమే కాకుండా అమ్మడి అందానికి ముగ్ధులవుతున్నారు. విశ్వక్ సేన్ పాగల్, అథర్వ వంటి చిత్రాలతో భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న సిమ్రాన్ చౌదరి ఈ ఏడాది 'వనవీర' సినిమాతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభించింది. 2026 జనవరి 1న విడుదలైన తెలుగు యాక్షన్ డ్రామా చిత్రంగా వచ్చిన ఈ చిత్రానికి అవినాష్ తిరువీధుల దర్శకత్వం వహించారు. నందు విజయ్ కృష్ణ తో కలిసి నటించారు. పౌరాణిక ప్రేరేపిత యాక్షన్ చిత్రమే కానీ అంచనాలు పెద్దగా లేకపోవడం వల్ల ఈ సినిమా బాక్సాఫీస్ వద్దగా రాణించలేదు. ఈ చిత్రానికి వివేక్ సాగర్ సంగీతాన్ని అందించారు. మరోవైపు టీవీ సిరీస్ 'మిషన్ తఫాసీ' లో కూడా నటిస్తోంది. ప్రస్తుతం ఇది షూటింగ్ దశలో ఉన్న విషయం తెలిసిందే. అలాగే తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న 'ఈ నగరానికి ఏమైంది?' సీక్వెల్ లో కూడా నటిస్తోంది. ప్రస్తుతం ఈ నగరానికి ఏమైంది రిపీట్ ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. కాలేజ్ ఫ్రెండ్షిప్, ఫన్, కలలు వంటి అంశాలను మిళితం చేస్తూ చాలా సహజంగా చూపించిన ఈ నగరానికి ఏమైంది అనే సినిమా అప్పట్లో సూపర్ హిట్ గా నిలిచింది . ఇప్పుడు ఆ సినిమాకు కొనసాగింపుగా ఈ నగరానికి ఏమైంది రిపీట్ అంటూ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. అక్టోబర్ లేదా నవంబర్ నెలలో ఈ సినిమాను విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కూడా శరవేగంగా సాగుతోంది. మొత్తానికైతే సిమ్రాన్ చౌదరి ఇలా ఒకవైపు వరుస సినిమాలలో హీరోయిన్గా నటిస్తూనే.. మరొకవైపు అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది.



# గ్లామర్ షోతో కవ్వించడంలో ప్రగ్య తర్వాతే





టాలీవుడ్ ట్యాలెంటెడ్ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్ తనదైన అందం- గ్లామర్ షోతో కుర్రకారును కవ్వించడంలో ఎప్పుడూ ముందుంటుంది. -కంచె- సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ సుందరి..ఆ తర్వాత బాలకృష్ణ సరసన -అఖండ- వంటి భారీ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అయినా ఆశించిన స్థాయిలో అవకాశాలను దక్కించుకోవడంలో ప్రగ్య తడబడుతోంది. అయితే సోషల్ మీడియా వేదికగా తన గ్లామర్ పవర్ చూపిస్తూ ఫాలోయింగ్‌ను నిలబెట్టుకోవడంలో ప్రగ్యా తర్వాతే ఎవరైనా అనిపించు కుంటోంది.

తాజాగా ప్రగ్యా జైస్వాల్ ఇన్‌స్టాలో షేర్ చేసిన ఒక రీల్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. బ్లాక్ కలర్ హాఫ్ షోల్డర్ ఫ్రాక్ ధరించి ఈ బ్యూటీ ఇచ్చిన స్ట్రైకింగ్ ఫోజులు నెటిజన్ల మైండ్ బ్లాక్ చేస్తున్నాయి. ఈ డ్రెస్సులో ప్రగ్యా తన పర్ఫెక్ట్ బాడీ కర్వ్‌లను ప్రదర్శిస్తూ.. కెమెరా ముందు కిల్లింగ్ లుక్స్‌తో సెగలు పుట్టిస్తోంది. కేవలం అందం మాత్రమే కాకుండా ప్రగ్య క్యారీ చేసిన స్టైల్, ఫ్యాషన్ సెన్స్ ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం ప్రగ్యాకు టాలీవుడ్‌లో కొత్త అవకాశాలు కొంతమేర తగ్గాయి. టాలీవుడ్ తర్వాత బాలీవుడ్‌లో పాగా వేయాలని ఈ బ్యూటీ గట్టిగానే కలలు కంది. హిందీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా ఎదగాలని ప్రయత్నాలు చేసినా.. అక్కడ కూడా తనకు ఆశించిన స్థాయిలో బ్రేక్ లభించలేదు. దీంతో కొంత నిరాశ చెందిన ప్రగ్య ఒక సెలబ్రిటీగా తనకున్న గుర్తింపును కాపాడుకుంటూ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తోంది. సినిమాలు తక్కువగా ఉన్నా.. ప్రగ్యా జైస్వాల్ తన పాపులారిటీని క్యాష్ చేసుకుంటోంది. ప్రముఖ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ.. అప్పుడప్పుడు టీవీ ప్రకటనల్లో కనిపిస్తూ మంచిగానే ఆర్జిస్తోంది. గ్లామర్ ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే కేవలం సినిమాలే కాదు... నిరంతరం వార్తల్లో ఉండటం కూడా ముఖ్యమని గ్రహించిన ఈ బ్యూటీ సోషల్ మీడియా వేదికగా ఫ్యాషన్ ప్రియులను అలరిస్తోంది. డ్రగ్స్ కేసు నుంచి ఇద్దరు టాప్ హీరోయిన్లు గ్రేట్ ఎస్కేప్! సోషల్ మీడియాలో తనకు ఉన్న ఫాలోయింగ్ తగ్గకుండా ప్రగ్యా ఎంతో జాగ్రత్త పడుతోంది. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోషూట్స్, ఫిట్‌నెస్ వీడియోలు

ఇప్పుడు వైరల్ అవుతున్న ఈ బ్లాక్ డ్రెస్ ఫోటోలు చూస్తుంటే..త్వరలోనే ఏదో ఒక భారీ ప్రాజెక్టుతో మళ్ళీ వెండితెరపై మెరుస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

# 2027:టాప్ క్రేజీ పాన్ ఇండియా మూవీస్ ఇవే!

పాన్ ఇండియా సినిమాల ప్రవాహం తరువాత ఎక్కడా చూసినా, ఏ నోట విన్నా వినిపిస్తున్న మాట సౌత్..సౌత్.. బాలీవుడ్ ప్రభావం భారీగా తగ్గడం, క్రేజీ స్టార్ల సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్లుగా మారడంతో సౌత్‌తో పాటు నార్త్ ప్రేక్షకులు కూడా ఇప్పడు సౌత్ సినిమాల జపం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది సౌత్ నుంచి భారీ క్రేజీ సినిమాలు బాక్సాఫీస్ వద్ద సందడి చేయబోతున్నాయి. వేల కోట్ల మేర బిజినెస్ చేయడానికి రెడీ అవుతున్నాయి. అందులో టాప్ 4 సినిమాలపై ఇప్పుడు ప్రత్యేకమైన చర్చ జరుగుతోంది. 2027లో అత్యంత హైప్‌పి సొంతం చేసుకున్న సినిమాలు రజనీ-కమల్‌ల కాంబినేషన్‌ల రానున్న భారీ మల్టీస్టారర్ ఒకటి. ఇదే తరహాలో అల్లు అర్జున్, అట్లీల కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్ వరల్డ్ మూవీ మరొకటి. జక్కన్న, సూపర్ స్టార్ మహేష్‌బాబుల తొలి కాంబినేషన్‌లో రూపొందుతున్న -వారణాసి- మూడవది. క్రేజీ సినిమాలతో దర్శకుడిగా ప్రత్యేకతను చాటుకుంటున్న సందీప్‌రెడ్డి వంగ, ప్రభాస్ కలయికలో రూపొందుతున్న మోస్ట్ యాంటిసీపేటెడ్ మూవీ -స్పిరిట్- నాలుగవది. ఈ వరుసలో రజనీ-కమల్ మూవీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందే. దాదాపు 46 విరామం తరువాత మళ్లీ వీరిద్దరు కలిసి చేస్తున్న భారీ మల్టీస్టారర్ మూవీగా దీన్ని చెబుతున్నారు. డార్క్ కామెడీ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ మూవీకి -జైలర్- డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించనున్నాడు. ఇటీవలే దీనికి సంబంధించిన ఓ ప్రోమోని కూడా షూట్ చేసినట్టుగా తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలున్నాయి. 80వ దశకం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా దీన్ని నెల్సన్ తెరకెక్కించబోతున్నాడు. బిజినెస్ కూడా రికార్డు స్థాయిలో జరగనున్న ఈ మూవీ 2027లో వన్ ఆఫ్ ద టాప్ టాక్డ్ మూవీగా నిలుస్తుందని తెలుస్తోంది. -పుష్ప 2- వంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తరువాత బన్నీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్షన్‌లో భారీ పాన్ వరల్డ్ మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. దీపిక పదుకునే మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీని హాలీవుడ్ స్టార్ సూపర్ హీరో మూవీగా తెరకెక్కిస్తున్నారు. సన్



పిక్చర్స్ బ్యానర్‌పై ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అత్యంత భారీ బడ్జెట్ ఫిల్మ్‌గా దీన్ని రూపొందిస్తున్నారు. రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే రష్మిక ఇప్పటికే సెట్‌లోకి ఎంట్రీ ఇవ్వడం, యాక్షన్ ఘట్టాల్లో పాల్గొనడంతో సినిమాపై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. హాలీవుడ్ టెక్నీషియన్‌లు ఈ మూవీకి వర్క్ చేస్తున్నారు. ఇది వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక సూపర్‌స్టార్ మహేష్ బాబు, జక్కన్నల తొలి కాంబినేషన్‌లో రూపొందుతున్న మూవీ -వారణాసి-. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక విలన్ పాత్రలో నటిస్తుండగా గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రకాష్ రాజ్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీని టైమ్ ట్రావెల్, మైథలాజికల్ డ్రామాగా రాజమౌళి తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిన ఈ మూవీ వచ్చే ఏడాది ఏప్రిల్ 7న రిలీజ్ కానుంది. ప్రభాస్ నటిస్తున్న భారీ యాక్షన్ డ్రామా -స్పిరిట్-. సందీప్‌రెడ్డి వంగ దర్శకుడు. ప్రకాష్‌రాజ్, కాంచన, వివేక్ ఓబెరాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. త్రిప్తి దిమ్రీ హీరోయిన్. ప్రభాస్ ఫస్ట్ టైమ్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్న ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాతో బాక్సాఫీస్ రికార్డ్స్‌ని తిరగరాయాలని సందీప్‌రెడ్డి వంగ ప్లాన్ చేస్తున్నాడు. వచ్చే ఏడాది మార్చి 5న పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. వీటితో పాటు -రామయణ 2- కూడా వచ్చే ఏడాదే రానుంది. 2027 దీపావళికి ఈ భారీ మూవీని రిలీజ్ చేయబోతున్నారు. ఫస్ట్ పార్ట్ 2026 దీపావళి సందర్భంగా నవంబర్ 8న రిలీజ్ కాబోతోంది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -“APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .